జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 190 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:22 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రత్యేక నిధి కేటాయించాల్సిందే

మధ్యతరగతి ప్రజల సొంతింటి కల..
సాకారానికి నిధిని ఏర్పాటు చేయండి
సుప్రీం ధర్మాసనం సూచన

న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (ప్రజాజ్యోతి): పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది

మిగతా12లో..

## కొండా సురేఖ, నాయిని మధ్య మళ్లీ విభేదాలు

ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

వరంగల్,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలక మండలి కమిటీ– విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

మిగతా 2లో..



# దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి: మోడీ
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు
- దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం
- యువత ఇందులో భాగస్వామ్యం కావాలి
- మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ



ఇంఫాల్,సెప్టెంబరు13 (ప్రజాజ్యోతి): మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు. మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు.

మిగతా 2 లో..

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

## తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే

## కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి

## న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబరు13 (ప్రజాజ్యోతి): కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ–ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు– ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం –మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ

మిగతా 2 లో..

## 71శాతం రావాల్సిందే

- కృష్ణా జలాల వాటాలో రాజీలేదు
- రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం
- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి): కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు–, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ–ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి

మిగతా 2 లో..



## జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

- క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- 22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల
- భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్దిని సాధించిందన్న ప్రధాని



న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (ప్రజాజ్యోతి): తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025–26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా

మిగతా 12 లో..

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

బిజెపి అధ్యక్షుడు రామ్ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబరు13 (ప్రజాజ్యోతి): యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

మిగతా 12 లో..

## యూరియా కోసం రైతుల పోరాటం

బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ

కామారెడ్డి ,సెప్టెంబరు13 (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ

మిగతా 12 లో..



# ఉద్యోగాలెక్కడ?

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

## 2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్

- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు?
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్ధిపేట,సెప్టెంబరు13 (ప్రజాజ్యోతి): గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్‌లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు.

మిగతా 2 లో..

## మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

హైదరాబాద్,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి): మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన

మిగతా 12 లో..



## కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

కుంటలో పడి తల్లీ, ముగ్గురు పిల్లల దుర్మరణం

కొమురంభీం,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి): వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35),

మిగతా 12 లో..

# సంపాదకీయం

## విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచుకున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్దం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్బంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

# దేశానికి మణిహారం మణిపూర్



మొదటిపేజీ తరువాయి..

ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది. దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే



మొదటిపేజీ తరువాయి..

జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ??ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు-, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

# ఉద్యోగాలెక్కడ?

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్‌లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది.

మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్దిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించారు. సిద్దిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు-చేస్తామని యువతకు భరోసా కల్పించారు. మొన్న నేను లండన్ కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ- టవర్లో కంపెనీలు ఏర్పాటు-చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది.

ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి. మీ ఆలోచన సిద్దిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢిల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనమూ ఈ జాబ్ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయాలనే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైన చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి.

## కొండా సురేఖ, నాయిని మధ్య మళ్లీ విభేదాలు

మొదటిపేజీ తరువాయి..

నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

## ప్రత్యేక నిధి కేటాయించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన



పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## 71శాతం రావాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. -ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని -ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ-ఎంసీల నీటిని అందుబాటు-లో ఉంచడంతో పాటు- ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా -ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ-ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా -ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## అశోక్ వేముల అమేజింగ్ స్టార్‌కు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మానం



**మంచిర్యాల 13, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అశోకు వేములను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్టిపిసి, ఇండియా)" వివిధ రంగాలలో కృషి చేసిన వారికి ఈనెల 19న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా గ్రేటర్ ఎక్సెన్సీ అవార్డు అందుకోబోతున్న సందర్భంగా బీసీల బిడ్డ వేముల అశోక్‌ను బీసీ సమాజం పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. అశోక్ వేముల అనేక షార్ట్ ఫిలిమ్స్ సాంగ్స్‌లో తన ప్రతిభను కనబరిచి ప్రేక్షకుల మన్ననలు అందుకుంటున్న శుభ సందర్భంగా, ఈ అవార్డు రావడం గర్వకారణంగా ఉందని, రానున్న రోజుల్లో కూడా అయన ఫిలిం ఇండస్ట్రీలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని బీసీ హక్కుల పోరాట జాతీయ సమితి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, గజ్జెల్లి వెంకటయ్య, చెలిమెల అంజయ్య, అంకం సతీష్, ఆరెంధుల రాజేశం, అఫ్రోజ్, నేరటి శంకరన్న, సత్యనారాయణ, ప్రభు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

– రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) :** కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాలు సేవ కార్యక్రమంలో పాల్గొనాలి

బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్





**సారంగాపూర్, సెప్టెంబర్ 13 (ప్రజాజోతి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా శాఖ పిలుపు మేరకు మండల కేంద్రం లో 17వ తేదీ నుండి 2వ తేదీ వరకు భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం నుండి గాంధీ జయంతి వరకు సేవా పక్షంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని సారంగాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు కాల్వ నరేష్ తెలిపారు కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి. 17వ తేదీన మండలం కేంద్రంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు 18వ తేదీన ఆత్మ నిర్భర్ భారత్ వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ లో చిత్ర లేఖనం18వ తేదీన మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ 25వ తేదీన ప్రవాస్ బూత్ స్థాయిలో మొక్కలు నాటడం దీన్ దయాళ్ నివాళులు అర్పించడం 27వ తేదీన దివ్యాంగులకు సన్మానం ఉపకరణాల పంపిణీ ఎంపీ ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో నిర్వహిస్తారని 2 వ తేదీన లాల్ బహదూర్ శాస్త్రి మహాత్మా గాంధీ చిత్రాలకు పుష్పాంజలి ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు పైన పేర్కొన్న కార్యక్రమాలు నిర్వాస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో చందు, రామ్ శంకర్ రెడ్డి, సామల పద్మ వీరయ్య,గంగారెడ్డి,కరిపే విలాస్,బడి పోతన్న, పాతని నర్సయ్య,శ్రవణ్ కుమార్,వెంకటేష్, గణేష్, వినోద్, తిరుమల చారి, నారాయణ,ఎల్లన్న,సాయబ్ రావ్,అంబాజీ నాయక్, శేఖర్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇకపై సింగరేణి ఉపరితల గనుల్లో మహిళా ఆపరేటర్లు, మహిళా జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు అవకాశం



– ఓపెన్ కాస్ట్ గనుల్లో ఆపరేటర్లుగా ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం

– సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు మైనింగ్‌లో మహిళాసాధికారత దిశగా చర్యలు

**మంచిర్యాల 13, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్‌గా లేదా, బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత, సమాన అవకాశాలు, మానవ వనరుల సమర్థ వినియోగంలో భాగంగా సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు సర్క్యులర్ విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలోనే ఇదే తొలిసారి. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయసు ఉండి కనీసం ఏడవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చని యాజమాన్యం తెలిపింది . దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని, కనీసం ద్విచక్ర లేదా, నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని యాజమాన్యం తెలిపింది . .ఈ అరతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో దరఖాస్తులను పూర్తి చేసి సంబంధిత గని మేనేజర్ లేదా, శాఖాధిపతికి లేదా, జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ (సిపిపి) నేతృత్వంలోని ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి కనీస అరతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుందని, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా యాజమాన్యం కోరింది.

## మహిళ రక్షణే మా ప్రధాన లక్ష్యం, మహీళలకు అండ మంచిర్యాల షీ టీమ్స్





మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, ఐపిఎస్

**మంచిర్యాల 13, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మహిళ రక్షణే మా ప్రధాన లక్ష్యమని, మహీళలకు అండ మంచిర్యాల షీ టీమ్స్ పనిచేస్తారని మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, ఐపిఎస్., అన్నారు. బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అండగా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించాలని డీసీపీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. డీసీపీ కార్యాలయంలో శనివారం షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసాసెంటర్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. మంచిర్యాల జోన్ పరిదిలో ఈ సంవత్సరం ఆగస్టు వరకు 81 మంది పోకిరీలను షీ టీమ్స్ పట్టుకున్నట్లు తెలిపారు. షీ టీమ్స్‌కి అందిన ఫిర్యాదులలో మంచిర్యాల జోన్ షి టీంకి మొత్తం అందిన ఫిర్యాదులు -114 కాగా, వాటిలో క్రిమినల్ కేసులు-18, పెట్టి కేసులు 7, 89 కౌన్సెలింగ్, వార్నింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో షీ టీమ్స్, ప్రధానంగా ఇదివరకే గుర్తించిన హాట్ స్పాట్స్ ప్రతీరోజు సందర్శించాలని సూచించారు. ఈవ్ టీజర్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని, స్కూళ్లు, కళాశాలలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు .మహిళా యువతలో ఉండే హాస్టల్స్, ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలని అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనె మనోధైర్యాన్ని కల్పించాలని, భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుంఛి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలన్నారు. పిల్లల పోర్న్ వీడియోలు, అత్యాచారం, సామూహిక అత్యాచారం వీడియోలు అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, డౌన్‌లోడ్ చేయకూడదని, దీనిని ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 67బీ కింద నేరంగా పరిగణిస్తారని, పిల్లలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి వీడియోలు ప్రదర్శించడం లేదా సర్క్యులేట్ చేయడం నేరమని ఈ సెక్షన్ చెబుతోందన్నారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను స్టోర్ చేయడం లేదా కలిగి ఉండటం నేరమని, ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా, లేదా జైలు శిక్ష, జరిమానా కలిపి విధించే అవకాశం ఉందన్నారు. చిన్నారులకు సంబంధించి పోర్న్, రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేస్తే, వెంటనే మెయిల్ ఐడీ, ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీమెక్) వద్ద వ్యవస్థ ఉందని, ఇది డార్క్, డీప్ వెబ్ తోపాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుంటుందని, మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దన్నారు. సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీంని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అలాంటి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్ ని రామగుండం షి టీం వాట్సాప్ నెంబర్ 6303923700 ద్వారా లేదా మంచిర్యాల షి టీం 8712659385 నెంబర్ లేదా 100 నెంబర్ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జి మహిళా ఎస్సై ఉషారాణి , హైమ, భరోసా సెంటర్ సిబ్బంది , షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో అన్న దానం కార్యక్రమం





సిర్పూర్(టి)నాయకులతో కలిసి ప్రారంభించిన కోనేరు ఫణి

**సిర్పూర్ టౌన్, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం వచ్చి పడిగాపులు కాస్తూ ఆకలికి అలమటిస్తున్నా రైతుల ఆకలిని తీర్చడానికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో అన్న దానం ఏర్పాటు చేశారు. ఈ అన్న దాన కార్యక్రమానికి సిర్పూర్(టి)మాజీ సర్పంచ్ సయ్యద్ ఖిజార్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రమ్,ఎక్స్ ఉప సర్పంచ్ మహేష్, మాజీ వార్డ్ మెం బర్ ఇఫత్ హుఫెన్,నాయ కులు షిండే లాలాజీ, షేక్ వసీం బోర్కుట్, మోహన్, బొమ్మన శీను, తిరుపతి, అహ్మద్ హుస్సేన్, గడ్డి రవి బి.శ్రీనివాస్‌లతో కలిసి కోనేరు ఫణి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కోనేరు ఫణి మాట్లాడుతూ! రైతు లు గ్రామాల నుండి ఉద యాన్నే వచ్చి యూరియా కోసం పడి గాపులు కాస్తూ ఆకలికి అలమట్టిస్తున్నా రని వారి ఆకలిని దృష్టిలో ఉంచుకొని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యం లో అన్నదానం ఏర్పాటు చేసి రైతుల ఆకలి తీర్చడం జరుగుతుందని అన్నారు. అన్నదానమే మహా దాన మని, అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ప్రజ ల ఆకలిని తీర్చి వారికి కడుపు నిండా భోజనం పెట్టడమే మాకు దేవుడు ఇచ్చిన వరమని అన్నారు. దేవుడు ప్రసాదించిన ఈ గొప్ప వరాన్ని ప్రజల కోసం వినియోగించుకుంటూ ప్రజ లకు సేవలు అందించడమే మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప లక్ష్యమని అన్నా రు. ప్రస్తుతం ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిర్పూర్(టి) నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నిర్వహిస్తు న్నామని కోనేరు ఫణి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు,గ్రామస్తు లు, మండలంలోని నిరు పేద ప్రజలు పాల్గొన్నారు.

## సేవా పక్వాడ మండల కార్యశాలలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే





**నిర్మల్, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి :** నిర్మల్ కేంద్రంలో ఈరోజు ఈ నెల 17 న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్మల్ రూరల్ మండల సేవా పక్వాడ్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు., సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తారీకు వరకు ప్రతీ మండల కేంద్రంలో పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రపంచ దేశాలకు భారత్ ను ఆదర్శంగా నిలిపిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ మెడిసెమ్మె రాజు, నాయకులు ముత్యం రెడ్డి, జమాల్, అలివేలు మంగ, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు ఆకుల కార్తీక్, తో పాటు మండల నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన రేవంత్



**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని ఇంధనపెల్లి జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన కే.రేవంత్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ శివనూరి తిరుపతి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో జరిగిన జోనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో అండర్ 14 ఇయర్స్ 50 మీటర్లు బటర్ ఫ్లై విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యాడని త్వరలో రాష్ట్రస్థాయి లో జరిగే స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటాడని తెలిపారు. రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థి రేవంతను ఎం.ఈ.ఓ విజయకుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** సీజనల్ వ్యాధిల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ అన్నారు. ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని తపాలపూర్ గ్రామంలో శనివారం రోజున సిద్ధి వినాయక గ్రామ సమైక్య మహిళా సంఘం మహిళలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం, రక్తహీనత, దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జ్వరం, జలుబు, దగ్గు,ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలు కనబడితే వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి కొమురవెల్లి, వివోఏలు దుంపల రమాదేవి, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు లలిత, విజయ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

చైర్మెన్ దుర్గం లక్ష్మీ నారాయణ



**జన్నారం, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. పనుల జాతరలో భాగంగా మండలంలోని పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల జాతరలో భాగంగా గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూపాయలు 2 లక్షలు మంజూరయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మాజీ సర్పంచ్ నందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకి కంప్యూటర్ వీరాళం





**దండేపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** దండేపల్లి ఉన్నత పాఠశాలలో 2003 -2004 విద్యాసంవత్సరం లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయుడు సంగర్స్ రాజేశ్వరరావు గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని వారు చదువుకున్న స్కూల్ కి 15000 రూపాయల విలువగల కంప్యూటర్ ని శనివారం పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు.. అనంతరం పదోన్నతి పొందిన రాజేశ్వరరావు నీ సన్మానించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు విరాళం ఇవ్వడం ఆనందదాయకం అని, ఈ విధంగా పూర్వ విద్యార్థులు పాఠశాలకు సహకరిస్తూ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లంల కుమారస్వామి యాదవ్, రవికుమార్,అడెపు నాగేష్, అశోకు, శ్రీధర్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నిర్మల్, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి :** నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ చందా మండలం కనకాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుక్కు ముత్తన్న అనారోగ్య కారణంగా మృతి చెందడం పట్ల బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలిపి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

నేడు కనకాపూర్ గ్రామంలో అంత్యక్రియలకు హాజరై వారి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ముత్తన్న సర్పంచ్ గా గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి మృతి మండలానికి, పార్టీకి తీరని లోటు అని అన్నారు.

# వాహనదారులకు మోక్షం ఎప్పుడు?




**నత్త నడకన కల్వర్టు పనులు**

**ఉప్పునుంతల రోడ్డు వైపు వెళ్లాలంటే జంకుతున్న వాహనదారులు, పాదాచారులు**

**65 లక్షలకు టెండర్లు దక్కించుకొని.. తూతూ మంత్రంగా పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ బాలరాజు**

**పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ, పాలకులు**

నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఉప్పునుంతల వెళ్లే రహదారి లో నూతనంగా



నిర్మిస్తున్న... కల్వర్టు పనులను బిల్లులు రాక అసంపూర్తిగా వదిలేసిన కారణంగా గత మూడు మాసాల నుంచి ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.. ఇదిలా ఉండగా ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ఏ ఈ కానీ జే ఈ లు కానీ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. తద్వారా ఈ రోడ్డు మార్గాన వెళ్లాలంటే..? ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిందేనని..? ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు మా కష్టాలు ఎప్పుడు తీరుతాయని ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. అచ్చంపేట పట్టణంలోని ఉప్పునుంతల రోడ్డు మార్గన్న.. ద్విచక్ర వాహనదారులు పాదచారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నావని తమ మనోవేదనను ఎన్నోమార్లు మొరపెట్టుకున్న... ఎన్నో దినపత్రికల్లో కథనాలు ప్రచురించిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహార శైలి ఉండడం గమన్వరం.

**ప్రమాదకరంగా మారిన గుంతలు**

కొద్దిపాటి వర్షానికి మట్టి వేయకపోవడంతో గుంతల్లో నీళ్లు నిండిపోవడం ద్వారా గుంతలు కనిపియాక ద్విచక్ర వాహనాలు బోల్తా పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. దీంతోపాటు అసంపూర్తిగా ఉన్న కల్వర్టుపై.. బాధ్యత రహితం లేకుండా.. గుత్తేదారుడు బాలరాజు.. వంతెన పైనే కంకర్ వదిలి వేయడం ద్వారా రాకపోకలు అసౌకర్యంగా మారాయి.. ఆర్ అండ్ బి శాఖ ద్వారా 65 లక్షల రూపాయలు కాంట్రాక్టు దక్కించుకొని.. నాసిరకం పనులు చేయడంలో మతలబు ఏమిటని..? పలు అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి.. కాంట్రాక్టర్ ఆర్ అండ్ బి అధికారుల కుమ్మక్కు అయ్యారని ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి.

**బిల్లులు రాక అసంపూర్తిగా పనులు నిలిచిపోయాయి:**

అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఉ



ప్పునుంతలకు వెళ్లే రహదారిపై ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిమిత్తం 65 లక్షల రూపాయలకు బాలరాజు గుత్తేదారు టెండర్ దక్కించుకోవడం జరిగిందని. వర్షాకాలం నేపథ్యంలో బిల్లులు రాక పనులు ఆపేసినట్టు ఆర్ఎంబి శాఖ జేఈ సోహెల్ వివరణలో పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యే సార్ దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపడతామని ఆయన వివరించారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు..

దేవరకద్ర, సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ కుటుంబాన్ని శనివారము వివిధ పార్టీలకు చెందిన నాయకులు పరామర్శించారు. వెంకటేష్ మాతృమూర్తి అలివేలమ్మ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందిన పట్ల ఈ విషయం తెలుసుకున్న నాయకులు శనివారము ఇంటికి వెళ్లి వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్ని నాయకులు సంతాపం తెలిపి వెంకటేష్ ను ఓదార్చారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మల్దకల్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి డివిజన్): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో





శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శ్రీను,మల్దకల్ ఎస్సై నందికర్ దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత్ మాల(సిక్స్ లైన్ రోడ్డు)నిర్మాణ సంస్థ మేఘా కంపెనీ సి ఈ ఓ బ్రహ్మయ్య దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పట్వారి అరవిందరావు స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు శేషంపల్లికి చెందిన రాముడు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు, అర్చకులు పాల్గొన్నారు.

## సంగంబండ రిజర్వాయర్ ఒక గేటు ఎత్తివేత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి): ఎగువ కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ఉదృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు నారాయణపేట జిల్లా మఖ్తల్




మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు డిఈ సురేష్,ఏఈలు సంజీవ్, భానుచంద్ ఒక గేటు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సంగంబండ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిలువ 3.317 టీఎంసీలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో 2.55 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి ఎగువ పెద్దవాగు నుండి 500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో ఒక గేటు ద్వారా 500 క్యూసెక్కుల వరదనీరు దిగువకు చేరుతుంది. ఎగువ పెద్దవాగు నుండి వస్తున్న వరద నీటిని అధికారులు ఒక గేటు ద్వారా యధావిధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా డిఈ సురేష్ మాట్లాడుతూ సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దిగువ పెద్దవాగు పరివాహ ప్రజలు ఎవరు కూడా వాగులోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## న్యాయం చేయాలంటూ భర్త శవంతో ఆటో డ్రైవర్ రవికుమారు రెడ్డి ఇంటి ముందు నిరసన చేపట్టిన భార్య చింతల్లమ్మ

దామరగిద్ద సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి): ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు చేపిన వివరాలు ప్రకారం ఈ నెల 3వ తేదీన కందన్ పల్లి గ్రామం నుండి బాపన్ పల్లి గ్రామానికి వెళ్ళుతుండగా మార్గమధ్యలో ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టడంతో కందన్ పల్లి గ్రామానికి చెందిన కోతీ చెన్నప్ప (60) గొల్ల లక్షమ్మ





(65) వెంగల్లి చెన్నప్ప (50) తీవ్రగాయలు అవ్వడంతో క్షేత్తగాత్రులను చికిత్స కోసం పేట జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ ఈ నెల 11 వ తేదీన గురువారం రాత్రి కోతీ చెన్నప్ప (50)మరణించాడు. చనిపోయిన వ్యక్తికి భార్య చింతలమ్మ (40) కూతురు జయలలిత (20) వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవారు. మిగతా వారు గొల్ల లక్షమ్మ (65) వెంగల్లి చెన్నప్ప (50)కళ్ళు చేతులు విరిగి చికిత్స పొందుతూన్నారని బాధితులు తెలిపారు. అనంతరం కోతీ చెన్నెప్ప మరణించడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని భార్య చింతల్లమ్మ వాపోయారు. ఆటో డ్రైవర్ పరారిలో ఉండడంతో తనకు తగినా న్యాయం చేయాలని కుటుంబసభ్యులతో గత రెండు రోజుల నుండి శవంతో ఆటో డ్రైవర్ రవికుమారు రెడ్డి ఇంటి ముందు ధర్నా చెప్పటారు.

# మఖ్తల్‌లో వరుస దొంగతనాలు

## రెండు మద్యం షాపులలో లక్షా 25 వేల నగదు చోరీ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి): అర్ధరాత్రి రెండు మద్యం షాపులలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి చోరీకి





పాల్పడిన సంఘటన శనివారం మఖ్తల్ పట్టణంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి రాయచూర్ రోడ్డు సమీపంలో 167 జాతీయ రహదారికి పక్కన ఉన్న శాంతమ్మ వైన్స్ మార్ట్, శేష వైన్స్ షాపుల షట్టర్ల సైడ్ తాళాలను గుర్తుతెలియని దుండగులు ఎలక్ట్రిక్ కటర్ తో కట్ చేసి రెండు షాపులలో లక్ష 25 వేల నగదును ఎత్తుకెళ్లారు. దొంగతనానికి పాల్పడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు కాకుండా గుర్తుతెలియని దుండగులు వాటి వైర్లను కట్ చేసి మద్యం దుకాణానికి ముందు ఉన్న కరెంటు మీటర్ వైర్ కట్ చేసి అట్టి విద్యుత్ వైర్ సాయంతో ఎలక్ట్రిక్ కటర్ కు కరెంటును వాడుకొని షట్టర్ల తాళాలను కట్ చేసి షాప్ లోకి గుర్తుతెలియని దుండగులు చొరబడ్డారు. మద్యం దుకాణంలో ఉన్న ఐరన్ జాలిలను అదే ఎలక్ట్రికల్ కట్టర్ తో కట్ చేసి రెండు మద్యం దుకాణాలలో క్యాష్ కౌంటర్ లో ఉన్న లక్ష 25 వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ రెండు మద్యం దుకాణాలలో చోరీ జరిగిందన్నది సీసీ కెమెరాలలో రికార్డును చూసి గుర్తిస్తారని దుండగులు తెలివిగా టెక్నికల్ ఎవిడెన్స్ ఉంచకుండా సీసీ కెమెరాల డివిఆర్ ను కూడా దుండగులు తీసుకెళ్లారు. రెండు మద్యం షాపులలో జరిగిన చోవరిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు రంగంలో ప్రవేశించి దుకాణాలను తనిఖీ చేసుకొని క్లూస్ టీం,ఫింగర్ ప్రింట్స్,డాగ్స్ తో పరిసరాలను పరిశీలిస్తున్నారు. ఇది ఇలా ఉంటే మఖ్తల్ పట్టణంలో గత నెలలో మోహిని వైన్స్ లో 4 లక్షల నగదు, వారం రోజుల కిందట 6 బైకులు వరుసగా చోరీకి గురవుతుండడంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# కోతుల బెడద నుండి ప్రజలను రక్షించండి

## సీపీఎం ప్రజాసంఘాల డిమాండ్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్13: నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపల్ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని సీపీఎం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి అశోక్, విజ్ఞాన దర్శిని రాష్ట్ర కార్యదర్శి మొహ్మద్ అలీ పాల్గొని మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కోతులు తీవ్రంగా ప్రజలపై దాడి చేస్తున్నాయి ఈ అంశంపై స్థానికి కమిషనర్ కి అటవీశాఖ అధికాలుకు కట్టడి చేయాలని గతంలో వినతి పత్రం ఇచ్చినా కూడా ఇప్పటివరకు స్పందన లేదు నిన్ననే మళ్ళీ కోతులు ముగ్గురిపై దాడి చేసింది అయిన ఇప్పటికైనా స్పందించి కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని కోరుతున్నాం,ఇలాగే ఉంటే కోతులు, కొనంగలు ఎక్కడ నుండి వస్తున్నాయో దాడి చేసేదాకా తెలియని పరిస్థితి నెలకొంది. పట్టణవాసులు ఇంటి బయట కూర్చోవాలన్నా పనుల మీద బయటకు వెళ్లాలి అన్నా భయపడే పరిస్థితులు





నెలకొన్నాయి. కోతులను కట్టడి చేయాలన్నారు ఇంత జరుగుతున్నా ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు, పోలీసు యంత్రాంగం, ఫారెస్ట్ ఆఫీసర్లు ప్రత్యేక చొరవ చూపి పరిష్కరించి ప్రజలను రక్షించాలన్నారు. లేని పక్షంలో పెద్దఎతున్న పోరాటం చేపడ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోతుల దాడికి పలుపడిన వారు, స్థానిక సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు భారత్, సుక్కప్ప, నర్సాప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా డాక్టర్ మణికంఠ గౌడ్ విస్తృత పర్యటనలు

### కురువాపూర్ గ్రామంలో జనసేన పార్టీలోకి భారీ చేరికలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోనే కాదు కర్ణాటక రాష్ట్రంలో కూడా జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి స్టీమర్ లో కృష్ణా నది దాటారు. శనివారం జనసేన పార్టీ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ సరిహద్దు ప్రాంతంలో





ప్రవహిస్తున్న కృష్ణా నది మధ్యలో ఉన్న కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కురువాపూర్ గ్రామంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు ఆహ్వానించడంతో మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ కార్యకర్తలతో గ్రామంలో పర్యటించారు. అనంతరం డాక్టర్ మణికంఠ గౌడ్ సమక్షంలో గ్రామానికి చెందిన యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ జనసేన పార్టీ కండువా కప్పి యువకులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ దత్తాత్రేయ క్షేత్రాన్ని వారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాల గురించి, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు ఆయన నిజాయితీ దేశం కోసం ఆలోచించే విధివిధానాలపై నూతనంగా చేరినటువంటి యువకులకు వివరించారు. ఇంతి మహోన్నతమైన ఆలోచనలు గల వ్యక్తి అడుగుజాడల్లో మనం నడుస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని ఈ జన్మలో ఈ అవకాశం మనకు దక్కడం పూర్వజన్మ సుకృతం అని డాక్టర్ మణికంఠ గౌడ్ తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా కర్ణాటక ప్రాంతమైన కురువపూరు గ్రామంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకు వచ్చిన యువకులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నరసింహా యాదవ్, విష్ణుయాదవ్, నారాయణ,నరసింహ మాట్లాడుతూ ఇక నుండి మేమంతా పార్టీ కోసం కర్నాటకలోనే కాదు సరిహద్దున ఉన్న తెలంగాణలో కూడా మా వంతుగా క్రియశీలకంగా ప్రచార కార్యక్రమాల్లో సమస్యల పైన పోరాటంలో మీతో కలిసి పోరాడతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కె.రామన్ గౌడ్,భీమషేణ్, శివప్రసాద్,భీమేష్ ,ఉమేష్ బిగ్ బాస్ చంద్ర శేఖర్,శివరాజ్ ,శంకర్, ఎల్లేష్ వీరేశ,దత్తు, అంబ్రేష్,గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : హసన్ పర్తి మండలం భీమారం పరిధిలోని శ్రీ శుభం కళ్యాణ వేదికలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిన్నారి భవేష్ చంద్ర మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు కురిమిండ్ల రాకేష్, హర్షిత దంపతుల కుమారుడు భవేష్ చంద్రకు టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావుతో కలిసి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఐనవోలు దేవస్థానం ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, నాయకులు పత్రి భాను ప్రసాద్, దేవరకొండ అనిల్, రవి యాదవ్ తదితరులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## వెయ్యి స్తంభాల ఆలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

- మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహా ప్రతిష్ఠ అనుమతి కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.
- దర్శనాల కోసం రాత్రి 9 గంటల వరకు అదనపు సమయాన్ని కోరిన ఎంపీ.
- ఎంపీ కడియం కావ్య అభ్యర్ధన పట్ల స్పందించిన పురావస్తు శాఖ అధికారులు



హన్మకొండ 14 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో ఈ నెల 22 నుండి వచ్చే నెల 02 తేది వరకు ఎంతో వైభవంగా నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అనుమతి కోరారు. ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు వేయి స్తంభాల ఆలయంలోనే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్టచడంతో పాటు ప్రత్యేకంగా రాత్రి 9 గంటల వరకు దర్శనాలకు అదనపు సమయాన్ని కల్పించాలని పురావస్తు శాఖ అధికారులను ఎంపీ కోరారు. ఈ మేరకు ఎంపీ డా. కడియం కావ్య అభ్యర్థన పట్ల వెంటనే స్పందించిన పురావస్తు శాఖ అధికారులు, ఈ ఏడాది ముందస్తుగానే అనుమతులు ఇచ్చారు. ఈ అనుమతితో భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకుంటూ, పూజా కార్యక్రమాల్లో పాల్గొనగలరని ఎంపీ కోరారు.

## డా. కాళీ ప్రసాద్ రావు పరామర్శలు





పరకాల, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) : పరకాల మండలం వెంకటాపుర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి సిలువేరు మొగిలి, హైబోత్ పల్లి గ్రామానికి చెందిన నిగ్గుల బాధ్రయ్య కుమార్తె నిగ్గుల రూపలు ఇటీవల మరణించాగా శనివారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, దయ్యాల దేవరాజ్, బాబు యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత కమిటీ ఏర్పాటు





భీమదేవరపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 24వ సంవత్సరం దుర్గాదేవి ఉత్సవ కమిటి ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని ముల్కనూరులో విజయవంతంగా 24వ సారి దుర్గాదేవి ఉత్సవ కమిటీని శనివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాడుగుల రమేష్, ఎల్తూరి ప్రభాకర్, మాడుగుల ఈశ్వరయ్య, బొల్లంపల్లి రమేష్, మాడుగుల అశోక్, అధ్యక్షునిగా మాడుగుల నరేందర్, ఉపాధ్యక్షునిగా బోయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు దాట్ల రాజు, తలపాక శ్రీనివాస్, కోశాధికారి బొల్లంపల్లి రాజమౌళి, స్టేజి ఇన్చార్జి మాడుగుల మంకయ్య, కోదురుపాక శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా సీనియర్ సభ్యులందరిని కమిటీ మెంబర్లుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ 24వ సారి దుర్గాదేవి ఉత్సవ కమిటీని ఎన్నుకొని నామీద నమ్మకంతో నన్ను అధ్యక్షనిగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం సహకరించే భక్తులందరికీ, చందా దారులకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సంవత్సరం కూడా అదేవిధంగా సహకరించాలని కోరారు.

# విజయవంతంగా ముగిసిన కిట్స్ అధ్యాపకుల పారిశ్రామిక పర్యటన





హసన్ పర్తి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్-డబ్ల్యూ) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని జెన్‌వి సొల్యూషన్స్ పరిశ్రమకు అధ్యాపకుల పారిశ్రామిక పర్యటనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23 మంది అధ్యాపకులు పాల్గొన్నారని కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి తెలిపారు.

పారిశ్రామిక రంగంలో జరుగుతున్న ఆధునిక పరిణామాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అధ్యాపకులు అవగాహన పెంపొందించుకోవడానికి ఈ పర్యటన ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. జెన్‌వి సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటస్వామి మాట్లా డుతూ, విద్యా సంస్థలు మరియు పరిశ్రమల మధ్య సహకారం బలోపేతం చేయడం, అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించడం, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు కల్పించడం, ప్లేస్‌మెంట్ సహకారం అందించడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. కృత్రిమ మేధ ఆధారిత సాంకేతిక పరిష్కారాలపై పరిశో ధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెన్‌వి సొల్యూషన్స్ సిఇఒ సుజాత కరుకూరి, సిఎస్ఎన్ విభాగాధిపతి డాక్టర్ వి.శంకర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వోడితల స్వాతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట ఫలితమే తెలంగాణకు విముక్తి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



హసన్ పర్తి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : తెలంగాణలో నిజాం పాలనలోని అమానుష ఫ్యూడల్ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజలపై జరుగుతున్న అణచివేత, వెట్టి చాకిరి, మహిళలపై జరుగుతున్న దాడులకు చెక్ పెట్టడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రైతాంగ సాయుధ పోరాటం చరిత్రాత్మకంగా నిలిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలో శనివారం మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ వేడుకలో వారు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ, "నిజాం తాబేదారులు, రజాకార్ గుండాలు, దొరల అణచివేతకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, పేదలు ఐక్యంగా నిలబడి పోరాడారు. ఆ పోరాటం ఫలితంగా నాలుగు వేల గ్రామాలు విముక్తి పొందగా, పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడింది. నాలుగు వేలమంది అమరుల రక్త బలిదానంతో తెలంగాణ విముక్తి సాధ్యమైంది," అని పేర్కొన్నారు. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుమ్ మైనోద్దీన్ వంటి విప్లవ వీరులు ఆంధ్ర మహాసభ పిలుపుతో ప్రజలను చైతన్యవంతం చేసి, సాయుధ ప్రతిఘటనకు నడిపించారని తెలిపారు. జాగిర్దారులు, భూస్వాములు, నిజాం సైన్యం లాఠీలు, తూటాలు కురిపిస్తుంటే, ప్రజలు ధైర్యంగా ఎదుర్కొని దొరల పెత్తనాన్ని భస్మం చేశారని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి చెందిన తోకల కొమురరెడ్డి, పాడి మల్లారెడ్డి, పాడి చంద్రారెడ్డి, గంగిల్ల లింగారెడ్డి, రేణికుంట్ల ఐలయ్య, పురేడి మల్లయ్య వంటి అమరవీరులు తమ కుటుంబాలను త్యాగం చేసి పేద ప్రజల విముక్తి కోసం ప్రాణత్యాగం చేశారని కర్రె బిక్షపతి, నేదునూరి జ్యోతి కొనియాడారు. వారి స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, లౌకిక వ్యవస్థ, సామాజిక న్యాయం కోసం పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ-ముస్లింల మధ్య ఘర్షణగా చూపించే ప్రయత్నాలను తిప్పికొట్టి, అసలైన పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు, భారత్ బచావో సంఘం నాయకులు దొమ్మటి ప్రవీణ్ కుమార్, షేక్ బాబు, రేణికుంట్ల రాజయ్య, నేదునూరి సాంబయ్య, గోపరాజు భద్రయ్య, బందెల తిరుపతి, వడ్లూరి సుధాకర్, ముజీగా అజయ్, లక్ష్మయ్య, క్షరాశాల, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం నూనె క్యాన్ పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి : మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బాధిత కుటుంబాన్ని శనివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారము వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బాధిత కుటుంబాలు అయిన అద్లూరి చంద్రకళ ను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం,ఆయిల్ క్యాన్' పంపిణి చేసి, మరియు ఇటీవల అనారోగ్యం తో చికిత్స తీసుకున్న మారబోయిన కుమారస్వామి ,డోలి మాదవి లకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేసిన ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, పార్టీ ముఖ్య నాయకులు పులి సోమయ్య, నేరెళ్ల రాములు, పూస కుమార్,గోలి సంపత్,అద్లూరి శ్రీనివాస్,కొత్త నాగిరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, వేల్పుల యాకయ్య,పెల్లి వరుణ్ యుగేందర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీరేట్ల పర్వం.. డబ్బులు తీసుకున్నప్పుడే గర్వం..

- ఇచ్చిన డబ్బులు మళ్లీ అడుగుతే మనస్థాపం.. - తాకట్టు పెట్టిన బండి ఎవరి పేరు మీద ఉందో ఇప్పటికీ తెలియదు..
- కార్లు, బైకులు తాకట్టు పెట్టుకొని అడిగినంత డబ్బులు.. - మండలంలో ఘరానా మోసగాళ్ల చలామణి
- అధిక వడ్డీ ఇస్తామంటే నెంబర్ ప్లేట్ లేకుండా తాకట్టు పెట్టుకుంటారు.. - పరిచయస్తులతో వచ్చి తాకట్టు పెట్టి డబ్బులు తీసుకెళ్తారు..
- గడువు తీరాక ఫోన్ చేస్తే లేనిపోని సాకులు.. మధ్యవర్తులు ఇబ్బందుల పాలు..
- ఐదు సంవత్సరాలుగా మండలంలో ఇదే ట్రెండు కొనసాగుతోంది - తాకట్టు పెట్టుకున్న కార్లతో షికార్లు.. ప్రమాదం జరుగుతూ పుకార్లు..





పర్వతగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో గత ఐదు సంవత్సరాలుగా అధిక వడ్డీరేట్ల పర్వం కొనసాగుతుంది. పది రూపాయల వడ్డీ ఇస్తానంటే ఏదన్నా ఒక వస్తువు పెడితేనే ఇస్తామని చెప్తారు ముందు. డబ్బులు అవసరం ఉన్న వ్యక్తులు కారు లేదా బైకు తీసుకొచ్చి అప్పగిస్తారు. ప్రామిసరీ నోటు కాగితం రాసుకొని అడిగినంత డబ్బు మధ్యవర్తి మమకారంతో ఇచ్చేస్తారు. మళ్లీ గడువులోపు చెల్లించాలి లేదంటే తాకట్టు పెట్టిన వెహికల్ అమ్ముకోవడం జరుగు తుందని ముందే హెచ్చరించి మరి ఇస్తారు. తీరా గడువు దగ్గరికి వచ్చేసరికి మధ్యవర్తి చేతులెత్తేస్తారు అప్పు తీసుకున్నాడు అసలే కనిపించాడు ఫోన్ చేస్తే కలవడు ఇంటికి వెళ్తే ఉండడు. ఇక ఎన్ని రోజులు దాచిపెట్టిన వెహికల్ తీసి బయట తిప్పడం మొదలెడతారు అనుకోని ప్రమాదం జరిగితే ఆ బండికి కాగితాలు ఉండవు కనీసం ఓనర్ ఎవరో కూడా తెలియదు. మధ్యవర్తి కి ఫోన్ చేస్తే మా చుట్టాలే కానీ ఇంత మోసం చేస్తారు అనుకోలేదు మామ వాళ్ల గురించి నాకు పూర్తిగా తెలియదు అంటూ దులిపేసుకుంటున్నారు. ఇచ్చిన డబ్బులు అడిగితే మనస్థాపానికి గురవుతున్నారు. పరిచయస్తుడని మధ్యవర్తిగా ఉండి అవసరానికి డబ్బులు అడిగినంత తెలిసిన వాళ్ళ దగ్గర ఇప్పిస్తే తీరా అవసరం తీరాక నీకు నాకు సంబంధం లేదు తీసుకున్న వ్యక్తులు నాకేమైనా ఊరికనే ఇచ్చారా నా వెహికల్ పెట్టుకొనే ఇచ్చారు కదా అంటూ ఉల్టా మాట్లాడడంతో మధ్యవర్తిగా ఉన్న వ్యక్తులు మనస్థాపానికి గురై ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. గమనించిన తల్లిదండ్రులు ఆవేదనకు గురై ఆడో ఈడో అప్పు తెచ్చి ఎవరో తీసుకెళ్లిన డబ్బును వీళ్లు కట్టి బండి ఇడిపించుకుంటున్నారు. ఆ బండిని అమ్ముదామంటే కొనేవారు ముందుకు రారు అప్పులు తెచ్చిన దగ్గర తెచ్చిన దగ్గర వాళ్లు ఆగకపోవడంతో కుటుంబ కలహా లు నెలకొంటున్నాయి.

**తాకట్టు పెట్టిన కార్లలో షికార్లు..** మామా నా దగ్గర ఒక కారు ఉంది డీజిల్ పోసుకుంటే ఎటైనా టూర్ వేద్దాం అంటూ దోస్తుగాళ్లకు ఫోన్లు చేస్తూ కార్లలో రోజు షికారులు చేస్తూ మద్యానికి బానిసలై యువకులు తమ జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. మద్యం మత్తులో కాస్త అటు ఇటుగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇదే కోవాకు చెందిన ఒక కారు గత మూడు నెలల క్రితం రావూరు గ్రామంలో పార్టీ కొట్టిన విషయం విధితమే. నెల రోజుల క్రితం పర్వతగిరి మండలకేంద్రంలోని పోలుకమ్మ చెరువు కట్ట పై అదుపు తప్పిన మరొకారు. నాలుగు రోజుల పర్వతగిరి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని ఢీ కొట్టి వెళ్లిన నెంబర్ ప్లేట్ లేని కారు.

**అధిక వడ్డీ రేటుకు తాకట్టు పెట్టుకునే వారిపై చర్యలు తీసుకోవాలి :** మండలంలోని అధిక వడ్డీ వడ్డీ రేట్లకు కనీసం కాగితాలు లేని నెంబర్ ప్లేట్లు లేని ఓనర్ ఎవరో కూడా తెలియని బైకులను కారులను తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీ రేట్లు ఇస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కుటుంబ కలహాలు, మనస్థాపాలకు గురవుతున్న బాధితులను అధికారులు కాపాడవలసిందిగా మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## నేడు వ్యవసాయ మార్కెట్‌కు బంద్



పరకాల, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) : పరకాల వ్యవసాయ మార్కెట్‌లో హమాలీగా 30 ఏళ్లుగా సేవలందించిన పుల్ల సారయ్య (55) ఈ నెల 10న ఉదయం ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతికి సంతాపంగా నేడు (సెప్టెంబర్ 14) మార్కెట్‌ను బంద్ చేస్తామని హమాలీ యూనియన్ నాయకులు లంక దాసరి అశోక్, కోడెపాక ఐలయ్య, కోగిల శంకర్ తదితరులు ప్రకటించారు. మార్కెట్ వ్యాపారులు, హమాలీలు, సిబ్బంది సారయ్య మృతిపై సంతాపం ప్రకటించారు.

## వల్భాపూర్ గ్రామంలో విద్యుత్ అధిక లోడ్ సమస్య నివారణ చర్యలు



ఎల్కతుర్తి సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో విద్యుత్ అధిక లోడ్ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఎల్కతుర్తి ఎఈ సుధాకర్ మాట్లాడుతూ 15 కే.విగా ఉన్నటు వంటి లైన్ను 25 కే.విగా పెంచడం జరిగిందన్నారు ఇలా పెంచడం వల్ల అధిక లోడ్ సమస్యను అధిగమించి విద్యుత్ వినియోగదారులు అందరు కూడా నాణ్యమైన విద్యుత్తును పొందుతారని ఎటువంటి అవాంతరాలు లేకుండా ఉండేందుకు 25 కెవి గా మార్చుతున్నామని తెలియజేస్తూ గ్రామంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఎదురైనందుకు గ్రామస్తులందరూ సహకరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎఈ సుధాకర్, లైన్ మేన్ బుచ్చినాయక్, ఎఎల్ఎం సునీల్, ఆన్ మాండ్ చిరంజీవి కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లెడ జిపిఓగా విధులకు హాజరైన నర్సయ్య



పర్వతగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో జిపిఓ గా నూతనంగా విధులు నిర్వహించడానికి గ్రామపంచాయతీ కార్యాలయంకి విచ్చేసిన సందర్భంగా రాపోలు నర్సయ్యకి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం చెప్పి, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ చిన్న పాక శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధురుకోళ్ల రమేష్, సీనియర్ నాయకులు వడ్లకొండ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్య సాయిలు, నీలం శ్రీనివాస్, దాసరి లచ్చయ్య ,బురికి వెంకన్న, ఆకారపు రాములు,జిల్లా కుమారస్వామి, నక్క కొమురయ్య, నక్క రాములు, చిరుత కుమారస్వామి, వడ్లకొండ ప్రసాద్, దాసరి రాజు, పసుల శ్రీనివాస్, గిద్ద రాజశేఖర్ బురికి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఓడిపోతామని భయంతోనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం లేదు

- రాయపర్తి మండల కేంద్రంలో బిజెపి సేవా పక్షం వర్క్‌షాప్
- సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు మరియు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.
- బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్



రాయపర్తి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి : రాయపర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినమును పురస్కరించుకొని సేవా పక్షం కార్యశాల సన్నహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్ హాజరై మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో,గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి అని అన్నారు. అలాగే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం రోజున నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలు మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులకు వరి కి ఇస్తానన్న బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ అందరి రైతులకు కాలేదు, యూరియా లభించక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని మరియు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థి ని నిలబెట్టినవారు తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తానంటే నమ్ముతారా అని, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని అన్నారు ఈ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని తెలియజేశారు కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ కనిగంటి కృష్ణారెడ్డి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన గందుల శ్రావణ్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శులు మందపురి రాజు నిమ్మల అనిల్ మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజ్ యువ మోర్చ మండల అధ్యక్షులు మంచాల సుమన్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్ మండల కార్యదర్శి మందపూరి రాజశేఖర్ బిజెపి మండల నాయకులు వాసం ప్రశాంత్ బండారి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ పడడం వల్ల ఇరువర్గాలు కేసులో గెలిచినట్లే

### రాజీ మార్గమే.. రాజ మార్గం
### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ గౌస్ పాషా
### తుంగతుర్తి లోక్ అదాలత్ తో కేసుల పరిష్కారం

తుంగతుర్తి, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి): వివాదాలు అనేటివి పెంచుకోవాలనుకుంటే జీవితాంతం కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసి ఉంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమస్య పోతాయని,రాజీ మార్గమే...రాజ మార్గమని, ఒక కేసులో రాజీ పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులో గెలిచినట్లే అని




తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ పాషా అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శనివారం స్థానిక కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి గౌస్ పాషా కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ....జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులకు మంచి మార్గమని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, వ్యక్తులపై దాడి కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, దొంగతనం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదకు కేసులలో లోక్ అదాలతో లో రాజి చేసుకొని వాటిని క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులు పోలీసులు న్యాయవాదులను అభినందించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నేపర్తి జ్ఞాన సుందర్, వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు కుమారస్వామి, మల్లెపాక రవికుమార్,జిలకర చంద్రమౌళి, సతీష్, వజీద్, రాజారాం కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు

### తుంగతుర్తి ప్రాంత రైతులను యూరియా కష్టాలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి

తుంగతుర్తి, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి ప్రాంత రైతులను యూరియా కష్టాలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. యూరియా కోసం రైతులు, ముఖ్యంగా మహిళలు, కిలోమీటర్ల మేర బారులు తీరాల్సిన దుస్థితి ఏర్పడింది. కేవలం యూరియా బస్తాల కోసం కాకుండా, వాటిని పొందేందుకు అవసరమైన టోకెన్ల కోసం కూడా రైతులు తెల్లవారుజాము నుంచే సింగిల్ విండో కార్యాలయానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.సింగిల్ విండో కార్యాలయం పరిసర





ప్రాంతాలు రైతులు, మహిళలతో కిక్కిరిసిపోయాయి. సుమారు వెయ్యి మంది రైతులు క్యూ లైన్ లో నిలబడి ఆశ్చర్యానికి గురిచేశారు. అధికారులు ఒక్కో రైతుకు ఒక బస్తా కోసం ఒక టోకెన్ మాత్రమే ఇస్తున్నారు. దీనికోసం ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదార్ పాస్ బుక్ తప్పనిసరి అని చెబుతున్నారు. పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు ఐదుగురు చొప్పున రైతులను లోపలికి పంపి, ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ... రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్కరికి యూరియా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుతం వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు యూరియా వేయవలసిన సమయం కావడంతో రైతులు తప్పనిసరిగా తిప్పలు పడుతున్నారు. ఈ కొరత కారణంగా, రైతులు తమ పంటల భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. యూరియా కష్టాలు ఇలాగే కొనసాగితే, పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 2007-08,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

నాగార్జునసాగర్,సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి మండలంలో సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పెద్దవూర 2007-08 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శనివారం నాగార్జునసాగర్ యూత్



హాస్టల్ లో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల కరస్పాండెంట్ సలి కంటి వెంకటయ్య.ప్రధానోపాధ్యాయులు కర్ణ సైదిరెడ్డిలు మాట్లాడుతూ పాఠశాల దశనుండే విద్యార్థుల ప్రతిభ కనబడుతుందన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులందరు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువుల గొప్పదనాన్ని తెలియజేశారు. తర్వాత గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ విద్యార్థులు అభినయ్,రూప, ప్రియాంక,ఆదిరాల శేఖర్,రమణ, మానస,నరేష్, పద్మ,జనార్ధన్, అంజలి,ఆంజనేయులు, విజయలక్ష్మి,రేణుక,మల్లికార్జున్,సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లో మహిళలకు అత్యంత ప్రాధాన్యత

**పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది**

**రాష్ట్ర వ్యాప్తంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఇప్పుడిప్పుడే మహిళలు వాణిజ్య, వ్యవసాయ రంగాలలో ముందుకు వెళు_తున్నారు**

**మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి): పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు











చేయనున్న మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అన్ని పథకాల లబ్ధిని మహిళలకి ఇస్తున్నదని, ముఖ్యంగా ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు కలిసికట్టుగా పని చేసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ భవిష్యత్తులో బాగా నడుస్తుందని, మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల, ఇటు హైదరాబాద్ రహదారికి, నాగార్జునసాగర్ రహదారికి చేరువలో ఉండటం, పెట్రోల్ పంపు తో పాటు, ఏవి చార్జింగ్ మిషన్, కేఫ్ టేరియా, సూపర్ మార్కెట్ వంటివి ఇక్కడ బాగా నడుస్తాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీవలే ఏ ఐ జి ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, జిజిహెచ్ ను దత్తత తీసుకున్నదని, కనగల్ లో పి హెచ్ డి లో గ్లూకోమా సెంటర్ ఏర్పాటు చేశామని, మహిళల ద్వారా కట్టంగూరు మండలం అయిటిపాముల లో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహిళలు బాగా పనిచేస్తే ఆర్థికంగా పురుషులతో పాటు, సమానంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సెర్ప్ సి ఈ ఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామని, చిన్న సంఘాల ద్వారానే మహిళల్లో ధైర్యం వస్తుందని, ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే మహిళ ముందడుగు వేస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రతి ఇంటికి రుణం వెళ్లే విధంగా చూడాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించగా, రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తే నల్గొండ జిల్లాలో కోటీ 40 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలులో సైతం 80 కోట్ల రూపాయల ఆదాయాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలు రాష్ట్రంలో ఆదాయం అర్జించారని, ప్రభుత్వము మహిళల కోసం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు ఆరోగ్యం, పిల్లల చదువు, పౌష్టికాహారం అందించాలని, గ్రామాలలో గృహహింసకు వ్యతిరేకంగా మహిళలకు తోడుగా నిలవాలని, ఆరోగ్యం, సామాజిక భద్రత చూసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే మహిళలు వాణిజ్య, వ్యవసాయ రంగాలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు మూడవదని, మరో మూడు పెట్రోల్ పంపులు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు. ఐ ఓ సి ఎల్ జనరల్ మేనేజర్ సుదీప్ రాయ్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫిష్ అవుట్ లెట్ ను ప్రారంభించారు.

# మంత్రి వెంకట్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

### త్రిబుల్ ఆర్ భూ బాధితులను ఆదుకోవాలి
### సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి): రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా పర్యటన ఉండడంతో బిఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. త్రిబుల్ ఆర్ రోడ్డు బాధితులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని, భూమికి భూమి పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ లో శుక్రవారం బిఆర్ఎస్, బిజెపి ,సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. శనివారం మంత్రి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటనలో బిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటారనే సమాచారంతో పోలీసులు అర్ధరాత్రి నుంచి టిఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్ట్ అయిన రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కొన్ని పారిశ్రామిక కంపెనీలకు భయపడి ప్రభుత్వం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చిందని విమర్శించారు. భూ బాధితులకు మార్కెట్ ధర ప్రకారం



పరిహారం రెండింతలు చెల్లించాలని, ఎకరం భూమికి బదులు రెండు ఎకరాల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులను సంతృప్తి పరిచిన తర్వాతే వారి భూములు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకానీ రైతులను ఏడిపించి భూములు గుంజుకోవడం సరి అయింది కాదని విమర్శించారు. త్రిబుల్ ఆర్ భూ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేసే వరకు తమ పోరాటం ఆగదని యాదయ్య గౌడ్ స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, తెలంగాణ బిక్షం, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు నలపరాజు రమేష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు సురేష్, రాచకొండ గిరి, వర్ధన్ నాగార్జున, రాములు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

### మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చెలమల కృష్ణారెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన కుటుంబాలను శనివారం చలమల కృష్ణారెడ్డి పరామర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మరణించిన ఉప్పరగొని నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అంద



జేశారు. మొగుదాల యాదయ్య గౌడ్ మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. వావిళ్ళపల్లి గ్రామంలో బిట్టు సత్యం తల్లి అండాలు మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలను ఆదుకోవడంలో ముందుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాసమల యాదయ్య, మాజీ గ్రామ ఉపసర్పంచ్ మైలారం రాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నరసింహ, మాజీ వార్డు సభ్యుడు బోయిని నరసింహ, నాయకులు గూడూరు వెంకటరెడ్డి, బైకని నరేందర్, మీనుగు గోపాల్, ఉప్పరగొని యాదయ్య, అంజయ్య ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్లకు పాల్పడిన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నాంపల్లి, సెప్టెంబర్,13(ప్రజా జ్యోతి): అక్రమ డిప్టేషన్ కు పాల్పడిన జిల్లా విద్యాశాఖ అధికారి పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో అక్రమంగా దాదాపుగా 18 మంది ఉపాధ్యాయులను అక్రమంగా వర్క్ అడ్జస్ట్మెంట్ జీ.వో నెంబర్ 25 కు భిన్నంగా జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి విద్యార్థుల భవిష్యత్తు కొరకు కాకుండా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కొరకు వారు పనిచేస్తున్న పాఠశాలలో అవసరం ఉన్నప్పటికీ వారిని అక్కడ పని చేయకుండా పీ.ఏ.పల్లి, చందంపేట, నాంపల్లి, కొండమల్లేపల్లి, శాలిగౌరారం, అడవిదేవులపల్లి, చండూరు,నార్కెట్పల్లి, గుర్రంపోడు మొదలైన మండలాల నుండి నల్లగొండకు దగ్గరగా ఉన్న పాఠశాలలకు అవసరం లేకున్నప్పటికీ డిప్యూటేషన్ వేశారు. సోమవారం రోజు గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి నర్సింలగూడం విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు వచ్చి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ డీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ డిప్యూటేషన్లు పై పంపిన ఉపాధ్యాయులను, హెచ్ఎం లను తిరిగి యధావిధి స్థానానికి పంపించాలని ఆర్డర్ వేశారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్దుబాటు జీ.వో 25 ను పాటించాలని లేకుంటే విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులగూడెం విద్యార్థులు వారి తల్లిదండ్రులు యువజన సంఘాల వాళ్ళు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డును చూశారు.. మరమ్మత్తులు మరిచారు

### రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి
### నాలుగు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పి నేటికీ మొదలు పెట్టని వైనం
### వాహనదారులు ప్రజలతో కలిసి మరోసారి ముఖ్యమంత్రి, మంత్రి అధికారులకు విజ్ఞప్తి
### రోడ్డు మరమ్మత్తులకు అలుపెరుగని ప్రయత్నం చేస్తున్న జ్ఞాన సుందర్

తుంగతుర్తి, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రధాన



రహదారి పరిస్థితి ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషాని అన్న సామెతకు నిదర్శనంగా నిలుస్తుంది. అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు అనడానికి సాక్షాత్తు మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న గుంతలే నిదర్శనం. ఈ రోడ్ల పరిస్థితి పై టీపీసీసీ అధికార ప్రతినిధి, తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రహదారుల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత చీఫ్ ఇంజనీర్లకు లేఖ రాసిన విషయం విధితమే. అట్టి లేక కు స్పందించిన రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ అధికారులకు రోడ్డు పరిస్థితిని పరిశీలించి త్వరితగతిన రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు ఈనెల 3వ తారీఖున వచ్చిన అధికారులు రోడ్డు పరిస్థితిని పరిశీలించి నాలుగు రోజుల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పి నేటికీ మొదలు పెట్టకపోవడంతో ఫోన్లో అధికారులను సంప్రదిస్తే ఈరోజు చేస్తాం... రేపు చేస్తాం అంటూ పొంతనలేని సమాధానం చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జ్ఞాన సుందర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కారింగుల వెంకటేశ్వర్లు,వాహనదారుల తో కలిసి నీటితో నిండి ఉన్న గుంతలను పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షానికి నీటితో నిండిపోయి ఉన్న గుంతలు ఎంత లోతు ఉన్నాయో తెలియక అటుగా వెళ్లే వాహనదారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ.. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత చీఫ్ ఇంజనీర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ప్రజలు పలువురు వాహనదారులు మాట్లాడుతూ... ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్న నిత్యం ప్రజల మధ్య ఉంటూ వాటి పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలియజేస్తూ... తుంగతుర్తి మండల కేంద్రంలో రోడ్డు మరమ్మతులకు అలుపెరగకుండా అహర్నిశలు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నారని తెలిపారు. జ్ఞాన సుందర్ ప్రయత్నాలు ఫలించి త్వరలో రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలని రైతులను వేడుకున్నారు.

## తిరుమలేశునికి 1,11,111, విరాళం అందజేసిన ప్రశాంత్, ప్రవలిక!

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి ):
బీర్కుర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో తెలంగాణ





తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , పోచారం శంభురెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి వారికి ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం బోధన్ పట్టణం ఆచన్ పల్లి వాస్తవ్యులు శ్రీ కామేపల్లి ప్రశాంత్, ప్రవళిక తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి 1,11,111/- రూపాయల విరాళం ఆలయ ధర్మకర్త శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డికి అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు సత్యనారాయణ , హన్మంతరావు, నరసరాజు,బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ల కోసం ధర్నాకు నిర్ణయం

రాజంపేట, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండలంలో వీహెచ్‌పీఎస్ మరియు ఎంఆర్పీఎస్



ఆధ్వర్యంలో ఆసరా పెన్షన్ల మంజూరుకై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి, మండల అధ్యక్షుడు రాజు పాల్గొని మాట్లాడారు. సభ్యులు భాస్కర్, నరేష్, రాజు తదితరులు హాజరయ్యారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సెప్టెంబర్ 15 సోమవారం రోజున రాజంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి కామాక్షి సూపర్ స్టోర్స్ సహకారం

రాజంపేట సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం ఉదయం, సాయంత్రం జరిగే పూజలు మరియు ప్రసాద




తయారీకి కావాల్సిన సామగ్రిని అందించేందుకు కామారెడ్డికి చెందిన కామాక్షి సూపర్ స్టోర్స్ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమాన్ని స్టోర్ యజమాని సతీశ్ శనివారం నుండి ప్రారంభించారు. మొదటి రోజుగా చెక్కర, రవ్వతో పాటు ఇతర పూజా సామగ్రిని సమకూర్చి, ఆలయంలో గౌరి నాథ్ శర్మ కుటుంబం చొరవతో ప్రసాదం తయారు చేసి సాయంత్రం భక్తులకు పంపిణీ చేశారు. ఈ సత్కార్యానికి కారకులైన రాజంపేట మండల కేంద్రానికి చెందిన జొన్నల రమేష్ కుటుంబానికి కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి రాజంపేట కృతజ్ఞతలు తెలిపింది. భగవంతుడు వీరందరికీ ఎల్లవేళలా ఆశీస్సులు కలిగించాలని సమితి ఆకాంక్షించింది.

## సీజనల్ వ్యాది ల పట్ల అప్రమత్తం గా ఉండండి

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 13,ప్రజా జ్యోతి
కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామం లో ని హెల్త్ సబ్ సెంటర్ ను శనివారం సూపర్ వైజరు మారుతి తనిఖీ చేసినట్లు తెలిపారు.సీజనల్ వ్యాది ల పట్ల అప్రమతం గా ఉండాలన్నారు. డ్రై డే రిజిస్టరు,ఫీవర్ సర్వే రిజిస్టర్, ఓపి రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది. ఇందులో సబ్ సెంటర్లు ఆశాలు పాల్గొనడం జరిగింది.



# ఆర్మూర్ డివిజన్లో వీడని వీడిసిల మొండి వైఖరి

- నిమ్న జాతి కులాలపై విడిసిల పెత్తనం
- కులాలను బహిష్కరించే హక్కు వారికి ఎక్కడిది
- విలేజ్ డెవలప్మెంట్ కమిటీ అనే పేరు దేనికి
- ఊరు డెవలప్ చేయాలి గాని బహిష్కరణలు ఎలా?
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని జడ్జిమెంట్ ఏంటి ?



ఆర్మూర్, సెప్టెంబర్ 13( ప్రజాజ్యోతి):
గ్రామాల్లో అభివృద్ధి చేయడానికి పండగలు చేయడానికి కులానికి ఒకరిద్దరు చొప్పున విడిసి గా ఏర్పడి గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరిస్తూ పండగలను చేస్తారు. గ్రామాల్లో ఆనవాయితిగా వచ్చే పండగలు కార్యక్రమాలు ఏవైతే ఉ ంటాయో వాటన్నిటిని విడిసి సభ్యులు చేస్తారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూడా పరిష్కరిస్తారు.అయితే మంచి పనులు చేయడంలో తప్పులేదు కానీ కుల బహిష్కరణ అనేది ముమ్మాటికి తప్పే,

మన చట్టాల ప్రకారం ఎవరిని కూడా బహిష్కరణ అనేది చేయకూడదు అలా చేస్తే శిక్ష అర్హులం అవుతాము ఎందుకంటే ఎవరి హక్కులు వారికి ఉంటాయి ఈ మధ్యనే జక్రాన్ పల్లి విడిసి సభ్యులపై కేసు నమోదుకాగా ఐదు సంవత్సరాల శిక్ష పడింది ఇప్పుడు శిక్ష అనుభవిస్తున్న వారి కుటుంబాలు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయో తలుచుకుంటేనే మనకు అర్థం అవుతుంది ఏదేమైనా గ్రామాలలో విడిసి అనేది ఒక మంచి కార్యక్రమాలకి ఉపయోగపడాలి కానీ చట్టానికి విరుద్ధంగా వెళ్లి కుల బహిష్కరణలు చేసి జైళ్ళ పాలు కాకుండా జాగ్రత్త పడాలి బహిష్కరణలతో సాధించేది ఏమీ లేదు రాజి మార్గమే రాజమార్గం మంచి పనులు చేయడంలో వీడీసీలకు గ్రామంలోని యువత ప్రోత్సహించాలి ఈ కంప్యూటర్ యుగంలో కుల బహిష్కరణలు అనేవి చాలా విడ్డూరం విడిసిలు చేసే పని చేయండి కానీ అనవసరమైన వాటిని లేవనెత్తుకొని చట్టాలను అతిక్రమించి కులాలను బహిష్కరణ చేస్తే తర్వాత జరిగే పరిణామాలకు బాధ్యులు మీరే అవుతారు తప్ప ఎవరు కారు.ఆర్మూర్ డివిజన్ గ్రామాల వీడీసీలకు పలువురు నెటిజన్స్ కొన్ని సలహాలు ఇస్తున్నారు.

**ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో ఈమధ్య గ్రామాలలో విడిసిల ఆగడాలు మితిమీరిపోతున్నాయి విడిసి చేసే పనులను విడిచిపెట్టి నిమ్న జాతి కులాలను బహిష్కరణకు గురి చేస్తున్నారు. ఈ మధ్యనే తాళ్ల రాంపూర్, ఎర్గట్ల, సురబీర్యాల, పిప్రి, గ్రామాలలో విడిసి పెద్ద మనుషులు వారు చెప్పినట్లు వినకుంటే కొన్ని కులాలపై బహిష్కరణ వేటు వేశారు.ఇది కులాలపై పెత్తనం చేసి కొందరు. వారికి తగినట్లుగా చేస్తున్నారు.**

గ్రామాలను అభివృద్ధి చేయండి కానీ అనవసరమైన కుల బహిష్కరణలకు వెళ్ళకండి ప్రతి పౌరుడు కి హక్కు అనేది ఉంటుంది అలాగే చట్టం కూడా అందరికీ సమానంగానే ఉ ంటుంది
కాబట్టి ఇప్పటికైనా వీడి సీలు బహిష్కరణ చేసిన కులాలను ఎదురైన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకొని తిరిగి గ్రామ అభివృద్ధిలో కలుపుకునే విధంగా చూడాలి గ్రామాల అభివృద్ధి వైపు ప్రయాణించాలి అని న్యాయ నిపుణులు కోరుతున్నారు.

## యూరియా కోసం పోలీస్ స్టేషన్లో రైతులకు టోకెన్ల పంపిణీ..

### క్యూ లైన్ లో టోకెన్ల పంపిణీ చేసే సమయంలో రాజు అనే రైతుకు ఫిట్స్

బిబిపేట, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):
బిబిపేట్ మండల కేంద్రంలో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డ రైతులకు సొసైటీ గిడ్డంలో కాకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆధ్వర్యంలో సొసైటీ సిబ్బంది టోకెన్లను శనివారం పంపిణీ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోనే



కాకుండా కామారెడ్డి జిల్లాలో యూరియా కొరత ఏర్పడింది. రైతులు ఒక్కొక్కరు శుక్రవారం రాత్రి నుండి మొదలుకొని శనివారం వరకు క్యూ లైన్ కట్టారు. క్యూ లైన్ లో చెప్పులు, ఇటుకలు, పాస్ బుక్కులు, రైతులు సైతం క్యూ లైన్ కట్టి పడి కాపులు కాశారు. రైతులకు తక్కువ సంఖ్యలో యూరియా బస్తాలు రావడంతో రైతులు ఇబ్బందులకు గురైనారు. అత్యధికంగా రైతులు యూరియా పంపిణీ వద్దకు రావడంతో యూరియా పంపిణీలో జాప్యం



జరిగింది. గత కొన్ని రోజులుగా యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు ఉద్వేగం, యూరియా దొరుకుతుందా అని తీవ్ర ఆవేదనకు గురైనారు. రైతులు నుండి అలజడి రేగింది. దీంతో బిబిపేట్ ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి రైతులను స్టేషన్ కు తరలించారు. స్టేషన్ ఆవరణలో రైతులకు క్యూ లైన్ లో సొసైటీ సిబ్బందితో పోలీసులు టోకెన్లు అందజేశారు. ఇట్టి టోకెన్లు పంపిణీ చేస్తుండగా రాజు అనే రైతుకు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. వెంటనే అతనిని పక్కనున్న రైతులు చూసి ప్రథమ చికిత్స నిమిత్తం కాళ్లు చేతులు రాశారు. అనంతరం స్పృహ లోకి వచ్చాక రాజును ఎస్సై ప్రభాకర్ పోలీస్ స్టేషన్ వాహనంలో హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయించారు. గతంలో ఎప్పుడు జరగని విధంగా పోలీస్ స్టేషన్లో టోకెన్లు పంపిణీ పై రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. పోలీస్ ల పహారలో టోకెన్ల పంపిణీ పై యూరియా పంపిణి లో నెలకొన్న సమస్యలను ఎత్తి చూపుతుంది.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్), సెప్టెంబర్13:
ఇందల్వాయి మండలం లోని ఇందల్వాయి గ్రామంలో రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా. సిపిఐ ఆధ్వర్యంలో. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,అడ్డికే రాజేశ్వర్ ,సిపిఐ జిల్లా నాయకులు సిహెచ్, సాయ గౌడ్, యువజన సంఘం జిల్లా నాయకులు , ఎండి హుస్సేన్, పాల్గొని



మాట్లాడారు, ఆనాడు దొరల భూస్వాముల దోపిడి విధానాలకు వ్యతిరేకంగా నైజం పాలనకు, పెట్టి చాకిరి విముక్తి కోసం సాగించిన తెలంగాణ సాయుధ రైతన్న తిరుగుబాటుకు సెప్టెంబర్ 11 వ తారీకు .నాడు పిలుపు నిచ్చిన మగ్దుం మైనోద్దీన్ , బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, నాయకత్వంలో సాగించిన తిరుగుబాటు తొ నైజాం రజాకార్ల దోపిడి గుండాలు తోకముడిచి యూనియన్ ప్రభుత్వం తొ లోపాయి కారిన ఒప్పందం చేసుకొని , ఇండియన్ యూనియన్ లో విలీనం అయ్యారు, అందుకోసమే సెప్టెంబర్ 17న రైతంగా తిరుగుబాటు దినంగా గుర్తించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం, అట్లాగే కేంద్ర ప్రభుత్వం కులము, మతము, పేరుతో భారతదేశా లౌకికవాదాన్ని విచ్ఛిన్నం చేస్తూ ఆదాని, అంబానీ, లకు భారతదేశ ఖనిజ సంపదను అప్పజెప్పడానికి గిరిజనులను. చంపుతుంది. కనుక దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యం లో ఉద్యమాల్లో ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని అట్లాగే మత ఉన్మాదులను ఎదుర్కోవా లంటే దేశంలోని ఎర్రజెండాలన్నీ ఒకటి కావాలని అన్నారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాంబాబు, సాయిలు, సెమినా, మీనా ,లక్ష్మి రాజన్న, 50 మంది పాల్గొన్నారు,

## ఈ నెల 15న ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో తహసీల్ కార్యాలయాల ముందు 'మహాధర్నా'లకు సిద్ధం కావాలి

### ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ

మద్నూర్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిచినా వికలాంగుల కు ఇస్తామన్న 6 వేలు, వృద్దులు వితంతువులు చేయూత పెన్షన్ దారుల కు ఇస్తామన్న 4 వేల పెన్షన్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వడం లేదని, అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యేల్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈనెల 15 న బాధితులైన వికలాంగుల చేయూత పెన్షన్ దారులతో తహసీల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ గా అధికారం లోకి వచ్చిన మొదటి నెల నుంచే పెంచిన పెన్షన్ లను అమలు చేస్తామని చెప్పి పదవి లోకి వచ్చిన తర్వాత వికలాంగులను, వృద్దులు వితంతువుల ను గీత, నేత బీడీ కార్మికులను దారుణంగా మోసం చేస్తున్నాడని, భూస్వాములకు రైతు



బంధు, రైతు రుణమాఫీ చేస్తూ ఏ ఆధారం లేక పెన్షన్ల మీద బ్రతుకుతున్న వికలాంగుల, మరియు చేయూత పెన్షన్ దారుల పొట్టలు కొడుతున్నాడని గుర్తు చేశారు. అదేవిదంగా ఆదివారం రోజున నాందేడ్ జిల్లా దెగ్లూర్ కు సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని తెలియజేస్తూ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దబూరి గంగారాం మాదిగ, మండల అధ్యక్షులు గౌడె యాదవ్ మాదిగ, మారుతి గైక్వాడ్, హన్మంతు, రాహుల్, శివాజీ, చాందు, భీం రావ్, అరవింద్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి):
చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నల్ల



అనసూయ(79) గత పదిహేను రోజుల క్రితం రాత్రి సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇంటి నుండి బయట వెళ్ళింది. ఆ సమయంలో కాలు జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దింతో వైద్య నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచనల మేరకు శస్త్ర చికిత్స చేయగా ఆరోగ్య పరిస్థితి సహకరించకపోవడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా మా అమ్మమ్మ మృతి చెందినట్లు బాలాజీ శ్రీకాంత్ ఫిర్యాదులో పేర్కొన్నారు.బాలాజీ శ్రీకాంత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పలుపూరి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ఆర్మూర్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):
ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి శనివారం రోజున అంకాపూర్ లో తన సహాయకుడు శంకర్ ,తండ్రి ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆర్మూర్ పట్టణంలో గుడ్ల బాబా ఇటీవల చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే నియోజకవర్గం లోని గ్రామాలు అయినటువంటి ఫతేపూర్, మంథని, ఆలూరు మిర్ధపల్లి, అమ్రాద్,మదన్ పల్లి గ్రామాలలో ఇటీవల



మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉ ంటాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో కలిగోట్ గంగాధర్, చింత ప్రవీణ్, మామిడి పల్లి రాజేందర్ రెడ్డి, మామిడిపల్లి చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్

గజ్వేల్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి): గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే మరణించిన విషయం





తెలుసుకొని శనివారం జగదేపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్. వారితోపాటు బిజెపి నాయకులు బుద్ధ మహేందర్ బిజెపి మండల అధ్యక్షులు దాసరి ఐలయ్య యాదవ్, గుర్రం శ్రీధర్ కుమార్ మంజే నర్సమ్మ కదుర్ల అనిత తదితరులు ఉన్నారు.

## వంటేరు ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన బీజేపీ యువ నాయకులు సల్ల శ్రీనివాస్

గజ్వేల్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి): గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన



విషయం తెలుసుకున్న ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకులు సల్ల శ్రీనివాస్ శనివారం జగదేవ్ పూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతాప్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగాడ సారుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారితో శ్రీగిరి పల్లి నర్సింలు తదితరులు ఉన్నారు.

## గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది

మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, ( ప్రజా జ్యోతి ) : సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం





చోటుచేసుకుంది. సిద్దిపేట నుండి దుబ్బాక వైపు వస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న సూచిక బోర్డును ఢీ కొట్టింది. వాహనంపై ఉన్న నూనె అశోక్, సంపత్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు 108 సమాచారం అందించడంతో, హుటాహుటిన అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది ప్రభాకర్, ఎల్లప్ప క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి 108 వాహనంలో సిద్దిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, ప్రమాదానికి గురైన వాహనాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే సమాజ భవిష్యత్తు

### సిద్ధిపేటలో గురుపూజోత్సవం

### ఉపాధ్యాయుల సన్మానం చేసిన హరీష్ రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) : సమాజ భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉంటుందనీ మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.సిద్దిపేట వైశ్య భవనంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పూజోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సన్మానించడం సంతోషకరమని అన్నారు.యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్ వంటి చెడు అలవాట్లలో పడకుండా ఉపాధ్యాయులు దారితీయాలని పిలుపునిచ్చారు. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా సమాజ నిర్మాణం కోసం అవసరమని, విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు తప్పనిసరి అని సూచించారు. క్రీడలు గెలుపు%-%ఓటములను తట్టుకునే సహనాన్ని పెంచుతాయని చెప్పారు. విద్యారంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తోందని గర్వంగా తెలిపారు. సిద్దిపేటను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని, కానీ తెచ్చిన బీడీఎస్ కాలేజీని ప్రస్తుత ప్రభుత్వం కొడంగల్‌కు తరలించిందని, తమ ప్రభుత్వం మళ్లీ వస్తే తిరిగి సిద్దిపేటకే తెస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవం రోజున ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా





అధికారికంగా సన్మానం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు ఇంటి పనులతో పాటు ఉద్యోగం చేస్తూ కుటుంబానికి చేయూతనిస్తున్నారని, వారి కృషి ప్రత్యేకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎంఎల్సి దేశపతి శ్రీనివాస్, మాజీ ఎంఎల్సి పారూక్ హుస్సేన్ ,ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తమ గ్రామానికి యూరియా అందించాలి

### ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకునిపై చర్యలు తీసుకోవాలి

### ధర్నాకు దిగిన మల్లుపల్లి గ్రామ రైతులు

### దుబ్బాక సిఐ హామీతో ధర్నా విరమించిన రైతులు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 13, ( ప్రజాజ్యోతి ) :



యూరియా కోసం వెళ్తే తమ గ్రామ రైతులకు యూరియా బస్తాలు ఇవ్వమని చెప్పడంతో రైతులు ఆగ్రహించారు. ఎక్కడికి వెళ్ళినా తమ గ్రామస్తులకు యూరియా కోసం ఇబ్బందులు కలుగుతున్నాయంటూ మల్లుపల్లి రైతులు రాస్తారోకో చేపట్టారు. శనివారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లింగుపల్లి చౌరస్తా వద్ద మల్లుపల్లి గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు . యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రారం రైతు వేదిక క్లస్టర్ పరిధిలో మల్లుపల్లి గ్రామం ఉన్నప్పటికీ, యూరియా వచ్చిందని అక్కడికి వెళ్తే మల్లుపల్లి రైతులకు యూరియా ఇవ్వడం లేదని వాపోయారు. యూరియా ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, గంటపాటు రాస్తారోకో



పర్టీలైజర్ నిర్వాహకులను అడుగుతే, ఇవ్వమని దురుసుగా మాట్లాడడం జరుగుతుందని ఆరోపించారు. ఫర్టిలైజర్ నిర్వాహకులపై చర్య తీసుకోవడంతో పాటు తమ గ్రామానికి యూరియా లారీని తెప్పించాలంటూ డిమాండ్ చేశారు. చేయడంతో దుబ్బాక సిఐ శ్రీనివాస్ చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వ్యవసాయ అధికారులతో ఫోన్లో మాట్లాడి యూరియా లారీ వచ్చే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

# రాజీయే రాజమార్గం అన్న న్యాయమూర్తి

### లోక్ అదాలతో సత్వర న్యాయం

### లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు: జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత

కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 13 మెదక్ జిల్లా నర్సాపూర్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ కం చైర్మన్ మండల లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ లో పాల్గొని మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని తెలియజేస్తూ కక్షిదారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షణికావేశంలో ఇరువర్గాలు తగదా పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొని కలిసిమెలిసి



ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండడమే ఉత్తమం అన్నారు,

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసికూ్యటర్ ఆర్.రాఘవేందర్, పి.సుధాకర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది. లీగల్ సర్వీస్ న్యాయవాది బి.స్వరూపమని, లీగల్ సర్వీస్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ న్యాయవాది, న్యాయవాదులు ఇక్బాల్ జాఫర్, శ్రీనివాస్, ఈ.సత్యనారాయణ, నాగరాజు, కె.రాజు నాయక్, ఎం.డి.ఆరిఫ్ ఏ. సాయిరాం, జె.రవినాయక్, కోర్టు సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, పోలీస్ కోర్ట్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొనడం జరిగింది.

## ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాచారచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించగా, ప్రతిభను చాటిన విద్యార్థులకు పాఠశాల




ప్రధానోపాధ్యాయులు నాగజ్యోతి, సహాయ ప్రధాన ఉపాధ్యాయుడు విశ్వనాథ్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ముందుగా ప్రముఖ హిందీ కవి తులసి దాస్ చిత్రపటానికి ప్రధాన ఉపాధ్యాయులు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హిందీ భాష ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాందాస్, శేఖర్, నందగోపాల్, భవాని అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం

కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 13 మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి





మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ఆలయం వద్ద ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దుల్పెట్ ( ఎన్ఆర్ఐ లండన్ ) భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద పట్లోరీ బాలకిషన్ రావు,తిరుపతి రావు, లింబద్రి రావు కుటుంబ సభ్యులు (ఎన్నారై అమెరికా) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన గరుబోయిన ఎల్లయ్య , ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర నూతన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక పట్ల హర్షం

(మెదక్ ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 13 : పిఆర్టియు రాష్ట్ర నూతన అధ్యక్షులుగా కామారెడ్డి జిల్లాకు చెందిన పులగం దామోదర్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్గొండ జిల్లాకు చెందిన సుంకరి భిక్షంగౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పిఆర్టియూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ .మల్లారెడ్డి జిల్లా మరియు మెదక్ మండల బాధ్యులు సుభాష్ రెడ్డి



నరేందర్ రెడ్డి , వీరేశం పట్టణ బాధ్యులు రామకృష్ణ , ఇమ్మడి సంతోష్ కుమార్ షిరిగే చంద్రశేఖర్ లు , యాదవ రెడ్డి, మార్గం సిద్ధిరాములు హర్షం వ్యక్తం చేశారు.శనివారం రోజు మెదక్ జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయని, మరియు ఉపాధ్యాయుల సమస్యలపై చాలా సుదీర్ఘ అనుభవం ఉన్న సుంకరి బిక్షంగౌడ్ ఉపాద్యాయుల సమస్యలపై నిరంతరం సమస్యల సాధనకు కృషి చేసే అవకాశాలు చాలా ఉన్నాయని అదే మాదిరిగా కార్యకర్తలకు అన్ని జిల్లా శాఖ బాధ్యులకు అందుబాటులో ఉంటూ సమస్యల సాధనకు తీవ్రంగా కృషి చేసే అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. వీరి ఏకగ్రీవ ఎన్నిక పట్ల రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులకు వీరు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆల్విన్ కాలనీలో సిసి రోడ్డు పనుల పరిశీలన

పటాన్ చెరు/ప్రజాజ్యోతి: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో జిహెచ్ఎంసి నిధులతో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను కార్పొరేటర్



మెట్టు కుమార్ యాదవ్ శనివారం పరిశీలించారు. ఈ పనులు 49.5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్నాయి ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ %-% “ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు అందించేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేక కృషి చేస్తున్నదని ఆల్విన్ కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభమవ్వడం శుభపరిణామం అన్నారు, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించాం” అన్నారు. కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు సమకూరుతున్నాయని, వాటిని సమర్థంగా వినియోగించి ప్రజల అవసరాలను తీర్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇ కృష్ణవేణి, వర్క్ ఇన్స్ స్పెక్టర్ మహేష్, కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణంపై సమీక్ష సమావేశం

- బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ మాదినగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి ఇబ్బందులు,నూతన భవన నిర్మాణ పనుల గురించి విరుస ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సమీక్షించడం జరిగింది.ఇందులో భాగంగా తీసుకున్న నిర్ణయాలు. భవన నిర్మాణం భవిష్యత్ తరాలకు అనుగుణంగా,అత్యాధునిక నిర్మాణం చేపట్టడం, పాఠశాల లోపల అన్ని వసతులు కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మాణం చేయడం, పాఠశాలని 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేసే విధంగా కృషి చేయడం,వరద నీళ్లు స్కూల్ లోపలకి రాకుండా నివారించే విధానం వీటిపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు,అధికారుల సహాయ సహకారాలను తీసుకొని త్వరలో స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విర్తుస కంపెనీ ప్రతినిధులు పూజ,కె.వి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,స్థానిక నాయకులు సురేష్ కురుమ, కుమార్, యాదగిరి, శివ ముదిరాజ్,రమేష్,ఆశ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిన్న సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల నందు కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (కమ్రుస్మా)ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ సెరెమొని 2025 వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంగావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటకాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే వారి చేతులమీదుగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, కమ్రుస్మా అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా అవగాహన నడక




**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై అవగాహన నడక నిర్వహించినట్లు ఐఎస్‌సీసీఎం హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధి డా.మణిమాల రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'సెప్సిస్‌ను ఆపండి-ప్రాణాలు కాపాడండి' అనే అంతర్జాతీయ థీమ్‌తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా సెప్సిస్ లక్షణాలు, ముప్పు కారకాలు, త్వరగా గుర్తించి చికిత్స, తదితరాల గురించి వివరించారు. సెప్సిస్ వల్ల ప్రతియేటా ప్రపంచ వ్యాప్తంగా కొన్నికోట్ల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఐఎస్‌సీసీఎం ప్రతినిధులు, డా.శ్యాం సుందర్, డా.చందన, డా.వెంకట రమణ, డా.భవానీ ప్రసాద్, డా.శ్వేత తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు.

## నేడు దిల్కుష్ నగర్‌లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాదయాత్ర

యుగంధర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలనను మరింత పటిష్టం చేసేందుకు నేడు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్ లోని దిల్కుష్ నగర్ లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాదయాత్ర నిర్వహించినట్లు ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, విద్యార్థి విభాగం తదితర విభాగాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరు కావలని ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి కోరారు.

## స్వదేశీ జాగరణ్ మంచ్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ నియామకం




- స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా ప్రచార ప్రముఖ్‌గా ప్రేమ్ కుమార్
- పూడూరు మండల కన్వీనర్‌గా పెద్దిని వెంకటదాస్

**పరిగి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా స్వదేశీ జాగరణ్ మంచ్ కమిటీనీ ప్రకటించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాలమూరు విభాగ్ సహా కార్యవాహ కేరెళ్ళి అనంత్ రెడ్డి చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా భానూరు మహేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్‌గా ఎం.సుజాత, పర్యావరణ ప్రముఖ్ ఎల్.మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రచార ప్రముఖ్ యు.ప్రేమ్ కుమార్ యాదవ్ ను నియమించారు. జిల్లా ప్రచార ప్రముఖ్ బాధ్యలు స్వీకరించిన పూడూర్ మండలం, దేవనినిగూడ గ్రామానికి చెందిన యు.ప్రేమ్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా స్వదేశీ జాగరణ మంచ్ పూడూరు మండల కన్వీనర్‌గా యాదవ్ సేవలు అందించారు. జిల్లా బాగ్ కో కన్వీనర్లుగా కె.వెంకట్-వికారాబాద్, ఈ.ఆంజనేయులు-పరిగి, శివశంకర్-తాండూర్, భానుప్రకాష్ లొంటే-కొడంగల్ లను నియమించారు. పూడూరు మండల స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ గా పెద్దిని వెంకటదాస్‌ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో కన్వీనర్ ఈశ్వర్ జీ, పాలమూర్ విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, విభాగ్ కుటుంబ ప్రబోధక్ ఎలకంటి పురుషోత్తం, వికారాబాద్ కన్వీనర్ ఈ.సురేష్ గౌడ్, పరిగి కన్వీనర్ కోస్గి కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రారంభించిన పథకాలు అమలు చేయడంలో విఫలమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం - మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):** కెసిఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ లాంటి పథకాలు సైతం అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తప్పడం లేదు.. బిందెడు నీరు దొరకక మహిళలు అల్లాడుతున్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గం దారూర్ మండలం మున్నూరు సోమారం గ్రామంలో మంచినీరు కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దూర ప్రాంతాల నుండి ఆటోలలో బిందెలు, డ్రమ్ములతో నీటిని తెచ్చుకోవడం, ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై ఎదురు చూసే పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు నెరవేర్చడం మీకు ఎలాగు చేతకాదు, కనీసం కెసిఆర్ ప్రారంభించి, ప్రతి ఇంటికి నీరు అందించిన మిషన్ భగీరథ పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేరా అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా మంచినీటి కోసం మహిళలు కాళి బిందెలతో రోడ్డు మీదకు రావలసిన పరిస్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. గ్రామంలో ఉదయం లేవగానే ఉపాధి, వ్యవసాయం పనులకు వెళ్లి జీవనం సాగించుకునే రైతులు, కూలీలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నీళ్ల కోసం పనులు మానుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ ప్రభుత్వానికి కొత్త పథకాలు ప్రారంభించచేతగాదు, ఇచ్చిన హామీలు నెరవేర్చలేరు, కనీసం కెసిఆర్ పాలనలో ప్రారంభించి, సక్రమంగా అమలైన పథకాలను సైతం కొనసాగించలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో మహిళలు ఎన్నడూ కాళీ బిందెలతో రోడ్డు ఎక్కలేదు కానీ ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంచి నీటి కోసం మహిళలను రోడ్డు ఎక్కించిందన్నారు. ఇకనైనా ఈ దద్దమ్మ ప్రభుత్వం కళ్లు తెరిచి, రాష్ట్రవ్యాప్తంగా త్రాగు నీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం

- 200పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన
- దేశ, విదేశాల నుంచి సందర్శకుల ఆగమనం
- రెండు రోజులలో ఇరవై వేల మంది వచ్చే అవకాశం




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ ఎంఈ ఎక్స్‌పోను పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇది తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్ అనవచ్చు. ఈ కార్యక్రమాన్ని బీఎన్ఐ హైదరాబాద్ నిర్వహిస్తోంది. రెండు రోజులు జరిగే ఈ ఈవెంట్ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమ నాయకులు, వ్యాపార దృక్పథం కలిగిన వ్యక్తులను ఒకే వేదికపై చేర్చింది. ఇప్పుడు ఐదో ఎడిషన్‌లోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో బీఎన్ఐ 13 ఏళ్ల సేవా ప్రయాణాన్ని సూచిస్తోంది. ఈ గోనాట్ 2025కు భారత్, మధ్య ప్రాచ్య దేశాలు, పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారు. 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బీఎన్ఐ రీజియన్ గా నిలిచిన బీఎన్ఐ హైదరాబాద్, 400 పైగా పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులను కలిగి ఉండడం ద్వారా తన విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉంది. మంత్రి శ్రీధర్ బాబు ఎంఎస్ఎంఈ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్ర,ఈ రంగాన్ని బలపరచేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై డైనమిక్ ఫైర్‌సైడ్ చాట్ రీజియన్‌గా పాల్గొన్నారు. ప్రముఖులు లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత, క్వాంటమ్ లీప్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు రాజీవ్ తల్రేజా, జూహో కార్పొరేషన్ ఇంజినీరింగ్, బిజినెస్ సొల్యూషన్స్ డైరెక్టర్, జూహో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు రాజేంద్రన్ దండ పాని, జెట్ సెట్‌గో ఏవియేషన్ సహ వ్యవస్థాపకురాలు, సీఈఓ కనికా తెక్రివాల్ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ... ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు.ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందల వేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి,తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని చెప్పారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం మా లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో బేకింగ్, ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ స్టైలింగ్, అడ్వర్టైజింగ్, ఫుడ్ ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో చాప్టర్ కాంటెస్టులు,వ్యక్తిగత పోటీలు సృజనాత్మకతతో సందడిగా సాగాయి.121 కాన్క్లేవ్ పారిశ్రామికవేత్తలకు తమ ఆలోచనలను పంచుకోవడానికి, అవకాశాలను అన్వేషించడానికి ఒక ప్రీమియం వేదికగా నిలిచింది. మొదటి రోజు అజీమ్ బనాత్వాలా స్టాండ్-అప్ కామెడీ ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డ్స్ అందించారు. రెండో రోజు డీజే పరొమా సంగీతంతో గ్రాండ్ ఫినాలే గాలా జరగనుంది. అనంతరం బీఎన్ఐ మూల సిద్ధాంతమైన 'గీవర్స్ గెయిన్' ప్రతిబింబించేలా అవార్డులు అందజేయనున్నారు.బీఎన్ఐ వంటేజ్ గోనాట్ 2025కి శ్రీ ఆదిత్య వాంటేజ్ రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్గా వ్యవహరించనున్నారు.ఈ కార్యక్రమానికి కో-స్పాన్సర్లు ఓపీపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ %ఇ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్గా ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్,ఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు,క్వాంట్రా క్వార్ట్జ్ చైర్మన్ %ఇ% మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్, లియో పాకర్స్ %ఇ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో చిందిన నెత్తుటి మరకలకు 77 ఏళ్లు

సిపిఐ రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సాయుధ పోరాటంలో చెందిన నెత్తుటి మరకలకు 77 ఏళ్లు నిండాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సిపిఐ ఆర్కే నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ కార్యదర్శి బైరగోని రాజు గౌడ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన ఏడాది తరువాత తెలంగాణ ప్రాంతానికి నిజాం పాలన నుండి స్వాతంత్రం వచ్చిందన్నారు. తెలంగాణ ప్రజలను బానిసలుగా చూస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్న పాలన నుండి విముక్తి చేయడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టి తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్రం తీసుకురావడానికి అనేకమంది రక్తం చిందించి ప్రాణ త్యాగాలు చేసిన గడ్డపై నెత్తుటి మరకలు చింది 77 ఏళ్లు పూర్తయింది అన్నారు. నేటి తరం యువత ఆ పోరాట స్ఫూర్తిని స్వీకరించి పోరాటాలు కొనసాగించాలన్నారు. అనంతరం ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బిజెపి పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఆ పోరాటం హిందూ ముస్లిం మధ్య జరిగిన కొట్లాట కాదని తెలంగాణ ప్రజల అస్తిత్వం కోసం ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటం అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు దేశంలోని పేద ప్రజల భూమి కొరకు, భుక్తి కొరకు బానిస సంకెళ్ల విముక్తి కొరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగించిందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర్ హరి సింగ్ నాయక్, సైదులు, పేరాల గోపి, శ్రీలత, కారంపూడి నరసింహ, ఉప్పలయ్య, కనకయ్య, శోభన్ బాబు, మల్లేష్, యాకయ్య, శైలజ, మల్లీశ్వరి, శ్రీకాంత్, ప్రభాకర్, రమేష్, చాంద్ బి, కనకవ్వ పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ



**మేడ్చల్, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి) :** రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సేన విద్యార్థి సంఘం జాతీయ కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ సేన నాయకులు ఆర్ కృష్ణయ్యను ఆయన నివాసంలో శనివారం కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యతో కేక్ కట్ చేయించారు. అరుణ్ యాదవ్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువులకు, వారి స్కాలర్షిప్ ఫీజుల రియంబర్స్మెంట్ కొరకు విస్తృతస్థాయిలో కృషిచేసిన ఘనత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యదేనని కొనియాడారు. రానున్న రోజుల్లో ఆర్‌కృష్ణయ్య నేతృత్వంలో విద్యార్థుల సమస్యలపై పోరాడుతామని అరుణ్ యాదవ్ తెలిపారు. భగవంతుడు తన గురువు ఆర్ కృష్ణయ్యను ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

## బుయ్యని సరళ రెడ్డికి బిజినెస్ ఎక్సి లెన్సీ అవార్డు పట్ల హర్షం

- శుభాకాంక్షలు తెలిపిన బషీరాబాద్ మండల మాజీ మహిళా సర్పంచులు
- ఘనంగా బుయ్యని దంపతులకు సన్మానం



**బషీరాబాద్ సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి :** ఆర్‌బిఓఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాసరెడ్డి దంపతులు ఎండి బూయ్యాని సరళ రెడ్డికి ప్రైవేట్ మీడియా రాజ్ న్యూస్ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్స్ లెన్సీ అవార్డు. తెలంగాణ రాష్ట్రంలోని మంచి సుస్థిరమైన వ్యాపారవేతగా బెస్ట్ ఎక్స్ లెన్స్ అవార్డు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బుయ్యాని సరళ రెడ్డి ఈ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం రోజు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, సరళరెడ్డి దంపతులను బషీరాబాద్ మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్, బషీరాబాద్ మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు ప్రియాంక శ్రావణ్ కుమార్,మాజీ సర్పంచ్ పద్మ చందర్ నాయక్, అభినందించి, హర్ష వ్యక్తం చేశారు, ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏంసిడైరెక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ లోని శ్రీ చైతన్య సాయి నగర్ బ్రాంచ్ పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూలు ప్రధానోపాధ్యాయురాలు అంజనీదేవి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ విచ్చేసి హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందీ భాషను అధికారిక భాషగా స్వీకరించిన జ్ఞాపకార్థంగా హిందీ భాష దినోత్సవంగా జరుపుకుంటారని ఆయన అన్నారు.అనంతరం ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవి మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యతను గొప్పదనాన్ని ప్రపంచం నలుమూలల చాటి చెప్పేందుకు ప్రతి సంవత్సరం హిందీ భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా హిందీ భాషకు సంబంధించిన మోడల్స్, కవుల వేషధారణ మొదలైనవి అతిథులు,విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదం డ్రులు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటుగా విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ.వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డిలు, కోఆర్డినేటర్ రఘువంశీ, జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్స్ కామేశ్వరి, నవ్య,డీన్ రఘుపతి, సి బ్యాచ్ ఇన్చార్జి సోమయ్య, ప్రైమరీ ఇన్చార్జి స్వరూపారాణి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి మాధవి, ఏవో ప్రమోద్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మల్లు సురేందర్ రెడ్డి నియామకం

- పార్టీ బలోపేతంకి కృషి చేయాలనీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహనరెడ్డి సూచన



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ శాసన సభ్యులు కాటసాని రామ్ భూపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మల్లు సురేందర్ రెడ్డి. కూటమి ప్రభుత్వంపై ఉధృతంగా పోరాటం సాగిస్తాం అని మల్లు సురేందర్ రెడ్డి అన్నారు. వైస్సార్సీపీ సీనియర్ నాయ కులు, బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలానికి చెందిన యువ నేత మల్లు సురేందర్ రెడ్డికి పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అధినేత వైఎస్ జగన్ మోహనరెడ్డి నియమించారు. పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మల్లు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన పార్టీ అధినేతకి, నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే పెద్దలు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఇచ్చిన బాధ్యతను నెరవేర్చాలని మల్లు సురేందర్ రెడ్డికి కాటసాని రామ్ భూపాల్ రెడ్డి సూచించారని ఆయన వెల్లడించారు.పార్టీ కోసం కష్ట పడ్డ వారికి తగిన గౌరవం దక్కుతుందని పార్టీ సూచనల మేరకు క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజలను మోసం చేస్తున్న టీడీపీని ప్రజలు ప్రశ్నిస్తున్నారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సురేందర్ రెడ్డి అన్నారు. సూపర్ సిక్స్‌లు జీరో సిక్స్‌లు అయ్యాయని చెప్పారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమములో వైయస్సార్సీపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ పిలుపునందుకొని రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో శ్రీకాంతచారి విగ్రహానికి పూలమాలవేసి 584 మండలాల బస్సు యాత్రకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి తెలంగాణ ఉద్యమకారుల 250 గజముల స్థలం 25 వేల రూపాయల పెన్షన్, పదివేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చింది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ ఉద్యమకారుడు నిర్ధం భాస్కర్ గౌడ్ తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ,ఎల్బీనగర్ కన్వీనర్ భాను ప్రకాష్ రెడ్డి సల్వా చారి, బొంగు వెంకటేష్ గౌడ్, నందనవనం కృష్ణ రామ్ ,లక్ష్మణ్ దక్షిణ కన్వీనర్ దుర్గాని శ్యామల రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురా లు జానకి రెడ్డి బలరాం తెలంగాణ జన సమితి నాయకులు పల్లె వినయ్ గౌడ్ పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్నలే ఈ భూమిపై మనకు కనబడే నిజమైన దేవతలు

గోల్లపల్లి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) :

మనిషి పుట్టిన క్షణం నుండి మరణించే వరకు అతని జీవిత ప్రయాణంలో ఎప్పటికీ మారని సత్యం ఏమిటంటే తల్లిదండ్రులే భూమిపై ప్రత్యక్షమయ్యే దేవతలు. వేదాలు, పురాణాలు, శాస్త్రాలు అన్నీ ఒకే గొంతుకతో చెప్పిన సత్యం ఇది. భగవంతుణ్ణి మన కళ్లతో ప్రత్యక్షంగా చూడలేమేమో కానీ, ఆయన ప్రతిరూపంగా తల్లి తండ్రిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. తల్లి ఈ లోకంలో జన్మనిస్తే, తండ్రి ఆ జన్మకు గౌరవం కలిగించే పేరు ఇస్తాడు. తల్లి మమతా సింధువైతే, తండ్రి దృఢసంకల్పానికి రూపం. తల్లి పాలనతో, ప్రేమతో, ఆప్యాయతతో బిడ్డ ఎదుగుతుంటే, తండ్రి కష్టపడి సంపాదించిన ఆహారంతో, భద్రతతో ఆ బిడ్డ బలపడతాడు. తల్లి మన హృదయంలో శాంతి నింపితే, తండ్రి మన దారిని వెలిగించే దీపంలా నిలుస్తాడు. తల్లి మనకు గుణం నేర్పిస్తే, తండ్రి సంస్కారం నేర్పిస్తాడు. తల్లి నీడగా కాపాడితే, తండ్రి ఎండలోనూ బలాన్నిస్తాడు. తల్లి కల చూపిస్తే,



ఆ కలను నిజం చేయడానికి తండ్రి ప్రాణం పెట్టి కష్టపడతాడు. జన్మనిచ్చే బాధ్యతతో తల్లిదండ్రులు ఆగిపోరు. చిన్ననాటి అక్షరాభ్యాసం నుంచి పెద్దనాటి వివాహం వరకు ప్రతి అడుగులోనూ వారే ఆధారం. మన విజయానికి ఆనందంగా చప్పట్లు కొడతారు. మన ఓటమికి వెన్నుదన్నుగా నిలుస్తారు. ఏ కష్టంలోనైనా, ఏ సమస్యలోనైనా మన వెనుక నిలిచే శక్తి తల్లిదండ్రుల ఆశీర్వాదం. కానీ ఈనాటి సమాజంలో ఒక చేదు వాస్తవం కనిపిస్తోంది. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, వారిని భారంగా భావించడం, వృద్ధాశ్రమాలకు పంపించడం పెరుగుతున్నాయి. చిన్నతనం నుంచి రాత్రింబగళ్లు నిద్ర మానుకొని పెంచిన వారు, వృద్ధాప్యంలో కొంచెం సేవ కోరితే మనం ఎందుకు వెనుకాడుతున్నాం? వారి కన్నీళ్లు ఎందుకు మన హృదయాన్ని కదిలించడం లేదు? వారిని భారంగా చూడటం మనుష్యత్వానికి తగినదా? మన సంస్కృతి మాతృ దేవో భవ, పితృ దేవో భవ అని చెప్పింది. తల్లి తండ్రి పాదసేవనే పరమ తీర్థయాత్రగా వేదాలు పేర్కొన్నాయి. వారిని గౌరవించడం వలన కలిగే పుణ్యం ఏ దేవుని పూజచేసినా దొరకదు. ఎందుకంటే వారు మన జీవితపు మూలం, మన ఉనికికి కారణం. మన ధర్మం ఏమిటంటే తల్లిదండ్రులను వృద్ధాప్యంలోనూ గౌరవించడం, వారికి మనస్ఫూర్తిగా సేవ చేయడం. వారిని సంతోషపెట్టడం అంటే దేవుని సంతోషపెట్టినట్టే. తల్లి%-%తండ్రి ఆనందంగా ఉంటే, వారి ఆశీర్వాదంతో సుఖసంపదలు సహజంగానే మన జీవితంలోకి వస్తాయి. తల్లిదండ్రులను కోల్పోయిన తర్వాత చేసే పూజలకన్నా, వారు బ్రతికే ఉన్నప్పుడు ఇచ్చే ఒక చిరునవ్వు, ఒక ఆప్యాయత, ఒక సానుభూతి వారికి స్వర్గానుభూతిని ఇస్తుంది. కాబట్టి జీవిస్తున్నప్పుడే వారికి తోడుగా నిలుద్దాం. వారి త్యాగాలను గుర్తు చేసుకుందాం. వారిని దేవాలయంలా భావించి సేవ చేద్దాం. అమ్మ నాన్నలే ఈ భూమిపై మనకు కనబడే నిజమైన దేవతలు. వారిని గౌరవించడం, వారిని ఆనందపరచడం, వారిని సేవించడం ఇదే మనం చేయగలిగే మహత్తర పూజ.

**అనంతిల భూమయ్య**
**సామాజిక వేత్త గోల్లపల్లి**

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

### ౼జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి

పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి,కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్






సూచించారు. శనివారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో "ఇన్వెస్టిగేషన్ అండ్ బిల్డింగ్ ది కేసు ఫైల్" అంశంలపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర విచారణ,నేర నిరూపణ సమర్ధవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉ ంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు.కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో , నాన్ గ్రేవ్ ,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో,గంజాయి మరే ఇతర మత్తు పదార్ధాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం ,సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జ్షీట్ ఫైల్ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమం లో వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉ పయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణ 9వ వార్డులో 1 కోటి 25 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్





కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ ఒద్ది శ్రీలత రామ్మోహన్ రావు,అడువల లక్ష్మణ్,మాజీ రామాలయ ఛైర్మెన్ బ్రహ్మాండబెరి నరేష్,ఏఈ శరన్, గౌరీశెట్టి హరీష్,నాయకులు, అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఏమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,టౌన్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:

జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 3 లక్షల 90 వేల



రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

# ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను ఆదుకుంటుంది.

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ లో గల్ఫ్ కార్మికుల మండల సొసైటీ అధ్యక్షులు ఎండి లాల్ మహమ్మద్ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను ఆదుకుంటుందని అన్నారు ఏడు దేశాలలో ఎలాంటి ప్రమాదాలలోనైనా తెలంగాణ కార్మికులు చనిపోతే వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల బీమాను అందజేయడం జరుగుతుందన్నారు తెలంగాణలో ఎక్కువగా జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి నిజామాబాద్ సిరిసిల్ల ప్రాంతాల నుండి కార్మికులు బ్రతుకుతెరువు కోసం ఎక్కువగా విదేశాలకు వెళుతున్నారని అన్నారు నిరుద్యోగులు అక్కడికి వెళ్లిన తదనంతరం ఉద్యోగాలు దొరకక రోడ్డు బారిన పడి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అలా జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను తీసుకుంటుందన్నారు ఇటీవల గల్ఫ్ కార్మికుల ఇబ్బందులను తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు ను పంపించడం జరిగిందన్నారు ఇప్పటికీ కొంతమంది కార్మికులు గల్ఫ్ జైళ్లలో మగ్గుతున్నారని అన్నారు వారిని విడిపించడానికి వారికి




విమానా టికెట్లను అందించడానికి ఎన్నారై పాలసీ విభాగం ఒక ప్రత్యేక కార్యాచరణను తీసుకుందన్నారు గల్ఫ్ దేశాల్లోని మన భారత ఎంబసీలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వారికి సహాయ సహకారాలు అందించడానికి కమిటీలను ఏర్పాటు చేశారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నారై కార్మికుల కోసం ప్రత్యేక చొరవను చూపెట్టడం పట్ల అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉ పాధ్యక్షులు షేక్ గౌస్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి మార్పు సంజీవరెడ్డి సుధమల శ్రీనివాస్ చేపూరి రాజేశం మిండే శ్రీనివాస్ గంట బుచ్చగౌడ్ గుడ్ల శ్రీనివాస్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# సేవా పక్వాడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సుల్తానాబాద్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా



కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, మండల కన్వీనర్ ఉషన అన్వేష్ ల ఆధ్వర్యంలో శనివారం సుల్తానాబాద్ మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్దేశించడం జరిగింది, ఈనెల 17న గౌరవ ప్రధాని గారి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు, 18న ప్రతి బూత్లో స్వచ్ఛ భారత్, 25న అన్ని బూత్ లలో మొక్కలు నాటడం,
2న గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి కార్యక్రమాలు విజయవంతం చేయాలని కర్ర సంజీవ్ రెడ్డి, కందుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు,
ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, రఘుపతి రావు, చాతరాజు రమేష్, ప్రధాన కార్యదర్శులు కొల్లూరి సంతోష్, కోట నాగేశ్వర్,సేవ పక్షం కో కన్వీనర్లు సంతోష్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,నాయకులు మల్కా భాగ్యలక్ష్మి పెర్క రమేష్ ఎగురం రామస్వామి, వడ్లకొండ మహేష్ గౌడ్, పాసిడ్ల రాజు, శేఖర్ మాస్టర్, శశి వర్ధన్ గౌడ్, నల్లవేల్లి శంకర్,వేణు, లక్ష్మణ్ ఆకుల తదితరులు పాల్గొన్నారు..

# తంగళ్ళపల్లి మండల బీజేపీ కార్యాలయంలో కార్యాచరణ సమావేశం

తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 13:(ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జరగబోయే కార్యక్రమాలపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి వరకు పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా జూకంటి అఖిల్, జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఇటికల రాజు, కోసిని వినయ్, ఉ పాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, కొడం భవిత, ఇటికల మహేందర్ తదితరులతో పాటు బూత్ అధ్యక్షులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

సుల్తానాబాద్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి) తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులోని ఓం కన్వెన్షన్ హాల్ ,నార్సింగ్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పోను విజయవంతం చేయాలని,ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండల



కేంద్రంలో సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్ లు మాట్లాడుతూ ఫోటో,వీడియోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫోటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగపడతాయని అన్నారు.ఈ ట్రేడ్ ఎక్స్పోలో ఫొటోగ్రఫీకి సంబంధించిన నూతన కెమెరాలు, ప్రింటింగ్, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాలలో రాబోయే నూతన టెక్నాలజీ ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.జిల్లాలోని ఫోటో, వీడియోగ్రాఫర్లు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శశి వర్ధన్,కోశాధికారి హరీష్,జిల్లా నాయకులు బిట్ల రమేష్,యెల్ల రాజు,సంపత్,రాజేష్,వినోద్,చింటు,శ్రీనివాస్, సాయి,అశోక్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

### లోక్ అదాలత్ లతో సత్వర న్యాయం

### జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)

రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్





ను పురస్కరించుకుని మండల న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో ఇరు వర్గాల రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ కేసులకు సంబంధించిన 450 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పడాల శ్రీరాములు, వోద్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, మల్యాల కరుణాకర్, స్నేహ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకు రిటైర్డ్ సింగరేణి కార్మికులు కలిసి రావాలి

### - సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య

రామగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :

ఆల్ ఇండియా కోల్ మైన్స్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న కలకత్తాలో మహా ధర్నాకు అనుసంధానంగా సింగరేణి పరిధిలోని అన్ని కాలనీలు, పట్టణాల్లో నిరసనలు చేపట్టాలని నిర్ణయించగా, ప్రతి రిటైర్డ్ కార్మికుడు ఆందోళనలో భాగస్వామ్యం కావాలని సింగరేణి ఆల్ రిటైర్డ్



ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య, ఉపాధ్యక్షులు వేగలపు మల్లయ్య, కార్యదర్శి జవహర్ లు ఒక ప్రకటనలో కోరారు. సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రీ.న౦O.94-2025) ఆధ్వర్యంలో కనీస పెన్షన్ను రూ.15,000కి పెంచి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రివిజన్ చేయాలని, మెడికల్ కార్డు పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలని, రిటైర్డ్ కార్మికులకు వైట్ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించాలనే డిమాండ్ల సాధనకు అందరూ కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్నం సత్యనారాయణ, పాముల శేషగిరి, కలిపాక సత్తయ్య, తోట మండయ్య, జగదీశ్, రంగిశెట్టి వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, పిండి సదానందం, వెంకటేశ్వర్లు, చిట్టవేన రాజేశం, ఐలయ్య, కొండ సమ్మయ్య, మహేందర్, సంజీవరెడ్డి, సలీం, సంపత్, తాటి శంకరయ్య, మోర్ దేవయ్య, తీగల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ లేక ఇక్కట్లు

**-సెలవు పెడితే తప్పని తిప్పలు**
**-ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో రక్త నమూనాలు సేకరిస్తున్న వార్డు అసిస్టెంట్**
**-గత 10ఏళ్లుగా కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ తో నెట్టుకొస్తున్న వైనం!**
**-సీజనల్ జ్వరాల వల్ల రక్త పరీక్షలలకు పాట్లు**

ఇల్లందు, సెప్టెంబర్ 13, ప్రజాజ్యోతి:
సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో పూర్తిస్థాయి ల్యాబ్ టెక్నీషియన్ లేక కార్మికులు, కార్మిక కుటుంబాలు అనేక ఇక్కట్లు పడుతున్నారనేది వాస్తవం. ఉన్న ఒక్క కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సెలవు పెడితే రోగుల తిప్పలు వర్ణనాతీతమని తెలుస్తుంది. సాధారణంగా ఒక ల్యాబ్






టెక్నీషియన్ కు ప్రత్యామ్నాయంగా మరో ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో ఉంటే వివిధ రకాల పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కానీ ఇల్లందు సింగరేణి వైద్యశాలలో ఒకే ఒక్క కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఉండడంతో, అత్యవసర సమయంలో వారు సెలవు పెడితే కార్మికులు, కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఈనెల 13 (శనివారం) వ్యక్తిగత కారణాల వల్ల కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ సెలవు పెట్టడంతో, వారి స్థానంలో వార్డు అసిస్టెంట్ వైద్యశాలకు వచ్చేవారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించడం గమనార్హం. మీరెందుకు రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేస్తున్నారని అడుగగా సైలెంట్ గా ఉండడం విశేషం. ప్రధానంగా ఇల్లందు సింగరేణి వైద్యశాలలో గత 10 ఏళ్లుగా పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ నియమించకపోవడంతో కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ తో ఏళ్ల తరబడి నెట్టుకురావాల్సిన పరిస్థితి నెలకొందని కార్మికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, జ్వరాలు వ్యాపిస్తున్న తరుణంలో ఇలా ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం వల్ల వివిధ రకాల పరీక్షలకు ఎన్నో పాట్లు తప్పడం లేదని కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఒకవేళ ల్యాబ్ టెక్నీషియన్ స్థానంలో వార్డు అసిస్టెంట్ రక్త పరీక్ష నమూనాలు సేకరించి, పరీక్షలు చేస్తే కచ్చితంగా రిపోర్ట్ వస్తుందో రాదో తెలియని పరిస్థితి. అంతేకాకుండా రక్త పరీక్ష రిపోర్ట్ కొంచెం తేడా వచ్చిన సదరు పేషంట్ తీవ్ర ఆందోళనకు గురి అయ్యే పరిస్థితి లేకపోలేదు. ఇలా ప్రత్యామ్నాయంగా మరో ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని, ఉన్నతాధికారులు జర స్పందించి ఇల్లందు సింగరేణి వైద్యశాలలో పూర్తి స్థాయి ల్యాబ్ టెక్నీషియన్ తో పాటు వైద్యశాలలో ఖాళీగా ఉన్న సిబ్బందిని సైతం నియమించి, కార్మికులు, కార్మిక కుటుంబాల ఆరోగ్య సమస్యలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు కార్మికులు కోరుతున్నారు.

సెప్టెంబర్ నెలలో సిబ్బందిని నియమిస్తాం : డా. కిరణ్ రాజ్ కుమార్, సింగరేణి సీయంఓ, కొత్తగూడెం

సింగరేణి వ్యాప్తంగా ఉన్న సిబ్బందిని సెప్టెంబర్ నెలఖారు వరకు నియమిస్తాం. సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం అయ్యాక అన్ని విభాగాల సమస్యలు తీరుతాయి. వాస్తవానికి ఏప్రిల్, మే నెలలోనే సిబ్బంది నియామకం జరగాల్సి ఉన్నప్పటికీ రూల్ అఫ్ రిజర్వేషన్ వల్ల కొంత కాలయాపన జరిగింది. సింగరేణి వ్యాప్తంగా డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్ రే టెక్నీషియన్, నర్సు, వార్డు బాయ్, వార్డు అసిస్టెంట్, స్కావెంజర్ లతో పాటు మిగిలిన విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. సీజనల్ వ్యాధులు, జ్వరాల వల్ల సిబ్బంది వైద్యశాలల్లో అప్రమత్తంగా ఉండాలి. వైద్యశాలకు వచ్చే వారి పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోని సరైన పరీక్షలు నిర్వహించి, మందులను ఇవ్వాలని కోరారు.

# భద్రాచలంలో నేడు కవి గాయక సమ్మేళనం

**విశిష్ట అతిథిగా హాజరుకానున్న గజల్ మాస్ట్రో శ్రీనివాస్**

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 13 ,ప్రజా జ్యోతి:
3వ ప్రపంచ తెలుగు మహాసభల%-%2026 సన్నహాకాల్లో భాగంగా భద్రాచలంలో కవిత్వం, సంగీతం కలగలిసిన సాహిత్య విందు నేడు సంగీత సాహిత్య కళాభిలాషులను అలరించనుంది. ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 7.30 వరకు తాతగుడి సెంటర్‌లోని లైబ్రరీ హాల్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్, భద్రాద్రి కవి గాయకుల ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు, గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ విశిష్ట అతిథిగా విచ్చేసి గజల్స్ గానం చేసి సాహితీ ప్రియులను అలరించ నున్నారు. అంతేకాకుండా స్థానిక కవులు, గాయకులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ జిల్లా అధ్యక్షురాలు చిట్టె లలిత, పామరాజు తిరుమలరావు నిర్వహణలో జరుగుతున్న ఈ సమ్మేళనానికి భద్రాచల సాహితీ ప్రియులు, కళాభిమానులు, సంగీత రసికులు అధిక సంఖ్యలో హాజరై గానామృతంలో తరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# భారతదేశంలో అతి పెద్ద లగ్జరీ సిల్వర్ జువెలరీ గోయాజ్ షోరూం

**ఖమ్మంలో గోయాజ్ లక్సరీ జ్యువెలరీ ప్రారంభం**

**ఖమ్మంలో గోయాజ్ లగ్జరీ సిల్వర్ జువెలరీ షోరూం ప్రారంభించిన ప్రముఖ నటి భాగ్యశ్రీ బోర్స్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక భారతదేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్,గోయాజ్,ఇప్పుడు తెలంగాణ, ఖమ్మం లో దాని 14వ స్టోర్‌ను ప్రారంభిస్తోంది.అభినేత్రి మిస్.భాగ్యశ్రీ బోర్స్





చేతుల ద్వారా ప్రారంభించబడింది.గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది. ఖమ్మం స్టోర్‌ను 13 సెప్టెంబర్ ఉదయం 10:41కి ప్రముఖ నటీమణి మిస్. భాగ్యశ్రీ బోర్స్ గారు ప్రారంభించారు.ఈ స్టోర్ లగ్జరీ మరియు సంపదకు ప్రతీకగా ఉంది, మీరు ఇక్కడ పొందగల సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది.మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మీ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది.మీ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ గమ్యం గోయాజ్, సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు,అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది.₹1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹50,000 విలువైన ఎంపిక చేయబడిన డిజైన్లు సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.₹50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹25,000 విలువైన ఎంపిక చేయబడిన డిజైన్లు సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.₹25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹12,500 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.గోయాజ్ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. గోయాజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి,
భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్‌ను అనుభవించండి!

# రాజీ మార్గమే రాజ మార్గం రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**
- **ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం**
- **జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు.ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు.జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు.భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి





చేయాలన్నారు.క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం,డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు,ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం,ఒకరు ఓడడం ఉండదని,ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ,భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు.కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు,ఎం.కల్పన,టి.మురళీమోహన్, కాసరగడ్డ దీప,బెక్కం రజని,ఏపూరి బిందు ప్రియ,వినుకొండ మాధవి,బి.నాగలక్ష్మి,అఖిల,న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు,మీడియేటర్స్,న్యాయవాదులు,కక్షిదార ులు,తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా నాసిరకం పప్పుల విక్రయాలు

- **బెంబేలెత్తుతున్న వినియోగదారులు**
- **కొత్తగూడెం సూపర్ మార్కెట్లలో మాయాజాలం**
- **ఇదేమిటని ఆందోళన చెందుతున్న వినియోగదారులు**

కొత్తగూడెం, సెప్టెంబర్13(ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ సూపర్ మార్కెట్లో నాసిరకం నిత్యవసర వస్తువులు యదేచ్ఛగా విక్రయాలు చేస్తుండటంతో వినియోగదారు బెంబేలెత్తుతున్నారు. పట్టణంలోని ప్రముఖ సూపర్ మార్కెట్లో బూజు పట్టిన నాసిరకం మైసూర్ పప్పు విక్రయించడంతో కొనుగోలు చేసిన వ్యక్తి దారుడు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కల్తీ నిత్యవసర వస్తువులను తనిఖీ చేయడానికి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలో ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులు లేకపోవడంతో వ్యాపారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుంది. సూపర్ మార్కెట్లలో నిత్యవసర సరుకులు అన్ని శుభ్రంగానే ఉంటాయని కొనుగోలుదారులు భావిస్తుంటారు. వినియోగదారుల ఆశలను అడియాశలు చేయడం వ్యాపారులకు పొరపాటుగా మారిందని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నచిన్న కిరాణా షాపుల్లో కొనుగోలు చేయడానికి ఇష్టపడని వినియోగదారులు సూపర్ మార్కెట్లలో మంచి సరుకు దొరుకుతుందని ఆశతో కుటుంబ సమేతంగా కొనుగోలు చేయడానికి వెళుతుంటారు. కానీ నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి ఇంటికి వచ్చాక చూసుకుంటే అంత కల్తీ మయంగా ఉంటున్నాయి అనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ కల్తీ వ్యాపారాన్ని అరికట్టే నాధుడు కరువయ్యాడు అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మైసూర్ పప్పు ప్యాకెట్ లో బూజు పట్టిందని తెలుసుకోవడంతో సదరు కొనుగోలుదారు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని పట్టణంలోని వినియోగదారులు కోరుతున్నారు.

# ఎంపీ ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపిన ఖమ్మం జిల్లా జాతీయ బిసిసంక్షేమ సంఘం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా కార్యాలయంలో పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఖమ్మం ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఆర్ కృష్ణ అన్న 71వ పుట్టినరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి కృష్ణన్న కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు పేద వర్గాల కోసం



45 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న బీసీల ఆరాధ్య దేవుడు ఆర్ కృష్ణ అన్న బీసీలకు చట్ట సభలో 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు విద్యా ఉద్యోగ ఉపాధి లో మన వాటా మనకు దక్కే విధంగా పార్లమెంట్లో బిల్లు పెట్టి రిజర్వేషన్లు సాధించేవరకు మనందరం కలిసి పోరాడదాం అని చట్టసభల్లో రిజర్వేషన్ ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలి ఆర్ కృష్ణ అన్న రాజ్యసభలో మాట్లాడి బీసీలకు రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడుదాం అని ఖమ్మం జిల్లా నుంచి మరొకసారి ఆర్ కృష్ణ అన్న కి పుట్టినరోజు శుభాకాంక్షలు జిల్లా తరపున తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అనుముల సోమయ్య,రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్, రాష్ట్ర కార్యదర్శి అనసూరి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ యాదవ్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు ఆకుల సురేష్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు గూడూరు హరీష్ గణేష్ రసూల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రియాజుద్దీన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి సెప్టెంబర్13(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ ఉపాధ్యాయులు రియాజుద్దీన్ ఇటీవల అనారోగ్యానికి గురి అయ్యారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం



వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని,పలుసూచనలు సలహాలు అందజేశారు. ఆమె వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు,చల్లగుళ్ల నరసింహారావు,కమల్ పాషా,ఫయాజ్, పింగళి సామేలు,జీవన్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుతులారా రాణి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందల సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు ఉన్నారు.

# ఘనంగా కవితా గోష్టి

**సాహిత్య సంగీత స్రవంతితో అలరించిన 'భారతి విజయం' కార్యక్రమం**

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి:
సాహిత్య, సాంస్కృతిక రంగాలలో మరో చిరస్మరణీయ క్షణాన్ని అందించిన “భారతి విజయం” కార్యక్రమం ఆదివారం ఇరవెండి గ్రామంలోని తాళ్లూరి పంచాక్షరయ్య స్వగృహంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణేశ్ ప్రార్థనతో ఆరంభమైన ఈ కార్యక్రమం కవితలు, పద్యాలు, గీతాల వర్షంలా సాగి సాహిత్యరసికులను మైమరపించింది. ముఖ్యంగా చిన్నారులు భగవద్గీత పద్యాలను ఆలపించడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, శ్రోతలందరి నుంచి ప్రశంసలు అందుకుంది. ఈ చిన్నారుల ప్రతిభను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి చిగురుమల్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, వల్లూరిపల్లి వంశి, తాళ్లూరి పంచాక్షరయ్య ముఖ్య అతిథులుగా హాజరవ్వగా సన్మాన గ్రహీత మాల్య శ్రీ సాహిత్య వేదికను మరింత రంజింపజేశారు.
వేదికపై కవులు తమ సాహిత్య సృష్టులను వినిపించగా, గాయకులు స్వరాల సమ్మేళనంతో ఆ అనుభూతిని మరింత లోతుగా మలిచారు. కవిత్వం, పద్యం, గానంఅంతా కలసి ఒక సాహిత్య మహోత్సవ వాతావరణాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి గుమ్మల వెంకటేశ్వరరావు జీవ ఇస్తరాకు అనే కవితను వినిపించగా నిర్వాహకులు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. “భారతి విజయం” కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ నిరంతరంగా కొనసాగిస్తూ సాహిత్య ప్రవాహాన్ని సమాజంలో మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.



# విధుల్లో చేరిన గ్రామపాలన అధికారులు

15రెవెన్యూ క్లస్టర్లకు 12మంది నియామకం

అలాట్మెంట్ ఇచ్చిన మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి

మరిపెడ, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియ మించిన గ్రామ పాలన అధికారులు ఆయా కార్యాల యాల్లో విధుల్లో చేరారు.మరిపెడ మండలానికి కేటాయించిన 12మంది రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం విధుల్లో చేరినట్లు తహసీల్దార్ కృష్ణవేణి తెలిపారు.మండలంలోని 12క్లస్టర్లలో అబ్బాయిపాలెం పడిగే శ్రీను,బీచ్ రాజ్ పల్లి కేరమాదేవి,యల్లంపేట పి.గణేష్, బాలిని ధర్మారం వి.శాంతారావు,ఎడ్జెర్ల బి. చంద్రయ్య,మరిపెడ షేక్ సైదా, తానంచర్ల బి.నర్సింహారావు, గిరిపురం టి. జమున,రాంపురం ఆర్.వీరభద్రం, వీరారం పి ముత్తయ్య,గుండెపుడి ఎన్ రమేష్,చిల్లంచర్ల షేక్ మస్తాన్ ను కేటాయించారు.

# చిన్న గూడూరులో ఫోర్జరీ కలకలం

**దళిత మహిళా సూపర్వైజర్‌పై వివక్ష**

**ఆగ్రహంతో ఉడికిపోతున్న దళిత సంఘ నేతలు**

**సొంతింటినే అంగన్వాడీ సెంటర్‌గా వాడుతున్న టీచర్**

**చర్యలు లేకపోతే దళిత ఉద్యమం తప్పదు: బర్పటి కృష్ణ మాదిగ.**

చిన్న గూడూరు, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి): చిన్న గూడూరు ఎస్సీ కాలనీలో అంగన్వాడీ టీచర్ సొంతింటినే సెంటర్‌గా మార్చి, ప్రజల పిల్లల హక్కులను నేరుగా ఉల్లంఘిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ సెంటర్‌ను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడమే కాకుండా, సమయపాలన పాటించకపోవడం తల్లిదండ్రుల ఆగ్రహానికి కారణమైంది. 25 మంది పేర్లపై ఫోర్జరీ చేసినా ఇప్పటికీ ఆ టీచర్ విధుల్లోనే ఉండటం ఆశ్చర్యమని ప్రజలు అంటున్నారు. "నేరం స్పష్టంగా బయటపడినా%ా% ఎందుకు చర్యలు లేవు?" అని ప్రశ్నిస్తున్నారు.



సూపర్వైజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మాదిగ మహిళపై ఆ టీచర్ వివక్ష చూపుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దళిత మహిళా అధికారిని అవమానించడం పట్ల ప్రజలు తీవ్రంగా స్పందిస్తున్నారు. మాదిగ మహిళా సూపర్వైజర్‌పై వివక్ష చూపిన టీచర్‌కు ఈ ఉద్యోగం అవసరం లేదు. దళిత ఉద్యోగులపై చిన్న చూపును ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం" అని ఘాటుగా హెచ్చరించారు. దళితుల పేరుతో ఆమెకు ఉద్యోగం వస్తే దళిత కాలనీలకు రాకుండా జీతం తీసుకుంటున్న ఆమెకు ఉద్యోగం అవసరమా అని ఘాటుగా విమర్శించారు. మాదిగ కాలనీకి రాకుండా అంగన్వాడీ నిర్వహించడం ఏమిటని అధికారులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తక్షణమే ఎస్సీ కాలనీ సెంటర్లు ఎస్సీ కాలనీకి మార్చాలని డిమాండ్ చేశారు.
జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే చిన్న గూడూరు మండల కేంద్రంలో దళిత ఉద్యమాలు తప్పదు. ఇక మేము మౌనంగా ఉండం" అని ఆయన స్పష్టంచేశారు. ఈ ఘటనతో ఎస్సీ కాలనీలో ప్రజల్లో అసహనం రగులుతోంది. తల్లిదండ్రులు "మా పిల్లల భవిష్యత్తు ఇలా పణంగా పెడితే ఎలా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. సంఘాలు ఒక్కటవుతూ ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. చిన్న గూడూరులో ఈ ఫోర్జరీ వివాదం క్రమంగా ఉద్యమ జ్వాలలు రగిలిస్తోంది. ప్రశ్న ఒక్కటే %-% కలెక్టర్ వెంటనే స్పందిస్తారా? లేక 'దళిత ఉద్యమాలు' మ్రోగిన తరువాతే మేల్కొంటారా..? అని వేచి చూడాలి అంటున్నారు.

# అనారోగ్యంతో జూనియర్ కళాశాల అటెండర్ మృతి



మరిపెడ,సెప్టెంబర్13(ప్రజా జ్యోతి) మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న జిన్నే అవిలయ్య(43) శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు.గత ఏడాది రోడ్డు ప్రమాదానికి గురైన అవిలయ్య అప్పటినుంచి అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచాడు. మృతుడు గతంలో మరిపెడ తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏగా పనిచేశాడు. అనంతరం అప్పటి ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటెండర్‌గా నియమించబడ్డాడు. స్వగ్రామం మండలంలోని వీరారం. ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# వికాస్ పాఠశాలలో ఫ్లవర్స్ డే వేడుకలు

తొర్రూరు, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి ) తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో శనివారం ఫ్లవర్స్




డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల,రంగురంగుల పూలను తీసుకొని వచ్చి వాటిని అలంకరించి వాటి పేర్లను తెలుసుకొని, ఆ పూల యొక్క అందాన్ని ఆలంకరించారు. అనంతరం వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఫ్లవర్స్ డే వల్ల విద్యార్థులకు ఆహ్లాదంతో పాటు విద్య కూడా అందుతుందని, పూలు మన జీవన విధానంలో భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెవి రెడ్డి, ప్రిన్సిపల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే భవిష్యత్తు నిర్మాతలు

ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

మోర్తాడ్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి) రేపటి భవిష్యత్ నిర్మాతలు ఉపాధ్యాయులేనని వారి భుజస్కంధాలపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని బాల్కొండ ఎమ్మెల్యే మాజీ



మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆర్మూర్ డివిజన్ ఆధ్వర్యంలో మోర్తాడ్ లోని ఆర్ అండ్ బి ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు శిరశినహల్ నంబులగిరి అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డివిజన్ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ఒక పిల్లవాని యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దరంలో ఉపాధ్యాయుడు కొవ్వొత్తులా కరిగిపోతాడని, అలాంటి త్యాగమయుల భుజస్కందాలపైనే పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలలలోని విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని, ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నదని అన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఆ ఉపాధ్యాయుల్లో కూడా మరింత పట్టుదల పెరుగుతుందని అన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు కేవలం బోధనలోనే కాకుండా ఎంతోమంది పిల్లలకు ఆదర్శప్రాయుడుగా నిలిచిపోతాడని, అలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని పిల్లలు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయ దినోత్సవంలో జరిగే సన్మానాలు ఒక వేడుక మాత్రమే కాదని, సమాజ అభివృద్ధికి వారు చేస్తున్న త్యాగాలను అంకిత భావాన్ని గుర్తించేందుకు లభిస్తున్న ఒక గొప్ప అవకాశం అని అన్నారు. ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు మెమెంటులతో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉ



పాధ్యాయులు తమ అనుభవాలను వేదికపై పంచుకున్నారు. అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా సన్మాన గ్రహీతలేని, వారిని ప్రోత్సహించడానికే ఈసారి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆర్మూర్ డివిజన్ సంఘం అధ్యక్షులు సభాధ్యక్షులు నంబుల గిరి అన్నారు. డివిజన్ పరిధిలోని 46 పాఠశాల నుంచి 90 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి, యూనియన్ వ్యవస్థాపకులు లిటిల్ ఫ్లవర్ షఫీ, కార్యదర్శి,మిస్మీ రవీందర్ ట్రెజరర్ విజ్ఞాన హరీష్ తో పాటు అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# డైలీవేజ్ కాంటినింజేట్ వర్కర్ల ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలంటూ నిరవధిక సమ్మె

మరిపెడ,సెప్టెంబర్13(ప్రజాజ్యోతి) గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజేట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల




కేంద్రంలో వర్కర్లు నిరాహార దీక్షకు దిగారు.ఈ సందర్భంగా వర్కర్లు పాఠశాల గేటుకు తాళం వేసి,తమ డిమాండ్ల సాధనకోసం నిరసన చేపట్టారు.వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గుగులోతు రవీందర్ మాట్లాడుతూ,గతంలో రోజుకు రూ.550 వేతనం ఇచ్చినా ప్రస్తుతం కేవలం రూ.390 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు.ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తూ కూడా తమకు ఉద్యోగ భద్రత కల్పించడం లేదని అన్నారు. తక్షణమే టైమ్ స్కేల్ వర్తింపజేయాలని,కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని,విధి నిర్వహణలో మరణించిన వర్కర్ల కుటుంబాలకు కారుణ్య నియామకం కల్పించాలని, పూర్తి కాలం పనిచేస్తున్న వారికి పూర్తి వేతనం చెల్లించాలని రవీందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్కర్లు ఏ.సోమన్న, డి.వేక్షన్న,బి.కౌసల్య,ఐ.నాగలక్ష్మి, జి.రాజు,పి.ఐలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతంగ సాహిద పోరాట వారసులు కమ్యూనిస్టులే

చరిత్రను చెరిపితే చెదిరిపోయేది కాదు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి ):** తెలంగాణ రైతాంగసాయుధ పోరాట వారోత్సవాలు మహబూబ్ నగర్ పట్టణంలోని సురవరం వెంకట్రాంరెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ హాజరై మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 నా వచ్చిన హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజం పరిపాలనలో ఉంది భారతదేశం మొత్తంలో అత్యంత పెద్దది నిజాం నవాబు పరిపాలిస్తున్న హైదరాబాద్ సంస్థానం తెలుగు జిల్లాలు 8 మహారాష్ట్ర జిల్లాలు 5 కర్ణాటక జిల్లాలు 3 దీని విస్తీర్ణం దాదాపు 90 వేల చదరపు కిలోమీటర్లు ఇక్కడ 50% తెలుగు 25% మరాటి 12% కన్నడ ఇతర భాషలు మాట్లాడేవారు కానీ అధికారిక భాష ఉర్దూగానే ఉండేది తెలుగు పాఠశాలలకు నిజాం నవాబు అనుమతులు ఇచ్చే వాళ్ళు కాదు నిజం సంస్థానంలో అక్షరాస్యత 5% గానే ఉండేది ఇక్కడి ప్రజలను దొరలు దేశముఖ్ లు జమీందారులు జాగిర్దారుల అనేక రకాల చిత్రహింసలకు గురి చేసేవారు, నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ పోరాటన్ని కి రావి నారాయణరెడ్డి మఖదుం మొయునోదిన్ బద్దం ఎల్లారెడ్డి పిలుపు ఇచ్చారు. ఈ పోరాటానికి ప్రజలు అనథి కాలంలోనే చైతన్యవంతులయ్యారు. గ్రామాలలో ఉన్న దొరలు దేశముఖ్ ల భూస్వాముల ఆగడాల పైన వ్యక్తి చాకిరి




వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి 3000 గ్రామాలను నిజం పాలన నుండి విముక్తి చేశారు 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారు. సంవత్సర కాలం పాటు సాగిన ఈ పోరాటంలో 4,500 మంది ప్రాణాలు అర్పించారు. 1948 సెప్టెంబర్ 17న నిజంగా నవాబు తన సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసారు ఇంతటి సుదీర్ఘమైన పోరాటంలో ఇసుమంత కూడా బిజెపి మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు కానీ నేడు మారేడు కాయకు మసిబూసి నట్టుగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజం నవాబ్ మెడలు మంచి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో కలిపినట్టు చెప్తున్నారని ఆయన అన్నారు. సంవత్సరం కాలం పాటు జరిగిన ఈ పోరాటంలో అనేక వేల మంది హిందువులను చంపేస్తూ మహిళల మాన ప్రాణాలు తీసి అనేక విధాలుగా చిత్రహింసలకు గురి చేస్తున్న నిజం నవాబును ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన అన్నారు. అదేవిధంగా నిజాం నవాబుకు రాజు ప్రముఖ హోదా ఇచ్చి (నేటి గవర్నర్ తో సమానం) సర్దార్ పటేల్ ఆయనను నియమించి వేల ఎకరాల భూమిని సంవత్సరానికి కోటి రూపాయల నజరానా కు రజాకారు ల నాయకుడైన కాసిం రజ్వీ పాకిస్తాన్ పోవడానికి ఎట్లా ఒప్పుకున్నారో ఈ బీజేపీ వాళ్లు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ వచ్చి నేటికీ 13 సంవత్సరాలు అవుతున్న సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరపడానికి గత ప్రభుత్వం బిఆర్ఎస్ కానీ , ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ కానీ ఎందుకు ప్రకటించలేకపోతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మహబూబ్ నగర్ మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు రాము, పద్మావతి, కృష్ణ, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఏఐవైఫ్ జిల్లా కో కన్వీనర్ మహేష్, చాంద్ బాషా, ఏఐటీయూసీ నాయకులు అంజనేయులు , సుందర్ రాజ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఇందిరమ్మ, మాధవి, అంజనమ్మ, మంజుల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పూర్ చేరుకుంటారు.

# కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

మొదటిపేజీ తరువాయి..

మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అష్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి..

ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు- సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు.

## యూరియా కోసం రైతుల పోరాటం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన కోలుకున్నట్లు- స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967